


నీ ముందు ఏముంది..?
నీ వెనుక ఏముంది..
అనేది అనవసరం..
నీలో ఏముందనేదే
నీకు ముఖ్యం.

స్వామి వివేకానంద

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 255 | శనివారం 07 మార్చి 2026 | పేజీలు : 8 వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



IRS PUBLICATIONS
irspublications12@gmail.com


# ఇరాన్ భీకరపోరు

- ఇజ్రాయిల్, అమెరికన్ స్థావరాలపై క్షిపణుల వర్షం
- గల్ఫ్ దేశాల పైనా విరుచుకుపడిన టెహ్రాన్
- లెబనాన్‌లో ఇజ్రాయిల్‌ను అడ్డుకుంటున్న హిజ్బొల్లా
- టెహ్రాన్, బీరుట్‌పై భారీగా ఇజ్రాయిల్ బాంబు దాడులు





**టెహ్రాన్ - సూర్య వాస్తవం :**

అమెరికన్ మధ్యప్రాచ్యంలో నివసిస్తున్న ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. వరుసగా ఏడో రోజు కూడా భీకర పోరు సాగింది. రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా ఇరాన్ వైపు నుంచి ఇజ్రాయిల్ పైకి క్షిపణులు దూసుకొచ్చాయి. దీంతో ప్రజలకు మొబైల్ ఫోన్ల ద్వారా అత్యవసర హెచ్చరికలు జారీ చేశారు. సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. అటు గల్ఫ్ దేశాలపైకూడా ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. దుబా యిపై క్షిపణి దాడులు జరిగే అవకాశాలు ఉండడంతో ప్రజలను అప్రమతం చేశారు. టెహ్రాన్‌పై

- మిగతా 2లో..

# తాత్కాలిక ప్రయోజనాలకే ప్రాధాన్యం

- స్పష్టమైన, స్థిర నిర్ణయాలకు స్వస్తి!
- విమర్శలపాలవుతున్న భారత విదేశాంగ విధానం
- అంతర్జాతీయ రాజకీయాల్లో మోడీ సర్కారు తీరు
- ప్రపంచంలో పడిపోతున్న దేశ ప్రతిష్ట : మేధావులు, నిపుణుల ఆందోళన



**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం :**

న్యూఢిల్లీ : స్వాతంత్ర్యం తర్వాత చాలా కాలం వరకు భారత్ అంత ర్జాతీయ వ్యవహారాల్లో నైతికంగా సరైన వైఖరి తీసుకోవడానికి ప్రయ త్నించేది. ఆ సమస్యలు భారత్‌కు ప్రత్యక్షంగా సంబంధించినవి కాకపోయినా.. సరైనది ఏమిటో చెప్పే దేశంగా భారత్‌ను గ్లోబల్ సౌత్ దేశాలు భావించేవి. అందువల్లే భారత్ సైనిక శక్తి వల్ల కాకుండా.. నైతిక విశ్వ సనీయత వల్ల ప్రభావం చూపగలిగింది.

**గత దశాబ్దంలో విదేశాంగ విధానంలో మార్పు**

మోడీ పాలనలో

- మిగతా 2లో..

# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

- అభివృద్ధి చేస్తుంటే గుంపులుగా అడ్డుకుంటున్నారు
- రంగారెడ్డి జిల్లాను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతా : సీఎం ఎ.రేవంత్‌రెడ్డి
- శంషాబాద్‌లో అతిపెద్ద రైల్వేస్టేషన్‌కు అనుమతులు
- త్వరలో అక్కడి నుంచే బుల్లెట్ రైలు ప్రయాణం
- మూసీ, రేడియల్ రోడ్డు బాధితులకు అండగా ఉంటాం
- శంషాబాద్‌లో ఏకోపార్క్ ప్రారంభించిన సీఎం
- రేడియల్ రోడ్డు పనులకు శిలాఫలకం



**శంషాబాద్- సూర్య వాస్తవం :**

మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే.. కొందరు గుంపులుగా అడ్డుకుంటున్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లాను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని హిమాయత్‌సాగర్ వద్ద 85 ఎకరాల విస్తీర్ణంలో రూ.75 కోట్లతో నిర్మించిన

- మిగతా 2లో..



## అసైన్డ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తాం
- మాదిగలకు అండగా ఉంటా :
- తెలంగాణ మాదిగ ఉద్యోగుల ధన్యవాద సభలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# గ్రామ్‌జీతో కొత్త సమస్య

- 40 శాతం నిధులు రాష్ట్రం భరించాలి
- శాసనసభలో సిఎం చంద్రబాబు నాయుడు
- అభివృద్ధి వికేంద్రీకరణకు మూడు రీజియన్లుగా రాష్ట్రం

**అమరావతి - సూర్య వాస్తవం :**

ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామ్‌జీతో రాష్ట్రానికి కొత్త సమస్య వస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బడ్జెట్ డిమాండ్ల ఆమోదం సందర్భంగా శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఈ విషయం ప్రస్తావించారు. గ్రామ్‌జీతో రాష్ట్ర ఖజనాపై అదనపు భారం పడుతుందని చెప్పారు. 'కొత్తగా ఒక సమస్య వచ్చింది. నరేగా స్థానంలో గ్రామ్‌జీ వస్తోంది. దీనిలో 40శాతం వాటా మనం భరించాలి..' అని ఆయన అన్నారు. 'అయినా ఫర్వాలేదు. బడ్జెట్ తగ్గకుండా నిధులు కేటాయిస్తున్నాం' అని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, పవన్‌కల్యాణ్ సహకారంతో కీలక నిర్ణయాలు తీసుకుని ముందుకు పోతున్నామని అన్నారు. ఎన్‌డిఎ పక్ష



పార్టీలన్నీ సమన్వయంతో వెళ్లబట్టే అనుకున్నది సాధించామని అన్నారు. గత ప్రభుత్వ హయంలో జలజీవన్ మిషన్లో రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే రూ.25 వేల కోట్లకు ప్రతిపాదనలు పెట్టారని, ఐదేళ్లలో చేసింది రూ.2,500 కోట్ల పనులేనని తెలిపారు. ఎంఆర్ఓ ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ వంటివి కూడా తాకట్టు పెట్టడంతోపాటు, 12 శాతం వడ్డీతో అప్పులు తెచ్చారని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.43,298 కోట్ల అప్పులు రీషెడ్యూలు చేయించామని, దీనివల్ల రూ.1,658 కోట్ల ఆర్థిక వెసులుబాటు వస్తుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని పేర్కొన్నారు. కేంద్రం సాయంతో అమరావతి రాజధానిని ట్రాక్‌లో పెట్టామని, మూడేళ్లలో రాజధానికి ఒకరూపు వస్తుందని తెలిపారు. వచ్చే సెషన్‌కు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలో వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కేంద్రం నిధులతో విశాఖ ఉక్కున

- మిగతా 2లో..



జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల

# రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

- పవన్ కల్యాణ్
- అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ
- తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్

**అమరావతి - సూర్య వాస్తవం :**

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

- మిగతా 2లో..

## తాత్కాలిక ప్రయోజనాలకే ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

గత పదేండ్లలో భారత విదేశాంగ విధానం సిద్ధాంతాల కంటే తాత్కాలిక ప్రయోజనాలపై ఆధారపడుతోంది అని విమర్శలు ఉన్నాయి. బహుళ ధ్రువ ప్రపంచంలో పరిస్థితులకు అనుగుణంగా మారటం అవసరమని ప్రభుత్వం వాదిస్తోంది. కానీ ఈ విధానం ద్వారా తాత్కాలిక లాభాలు వచ్చినా.. భారత ప్రభావం తగ్గుతుందని విశ్లేషకులు చెప్తున్నారు. ఉదాహరణకు.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ ఓటింగ్‌లో తటస్థంగా ఉండటం వల్ల రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేయగలిగింది. కానీ ప్రపంచం మొత్తం నైతిక ప్రమాణాలను పక్కన పెట్టినప్పుడు ఈ విధానం పని చేయడం కష్టమవుతుందని అంటున్నారు.

**ఇరాన్ విషయంలో భారత్ పరిస్థితి**

ప్రపంచవ్యాప్తంగా ఇటీవలి ఘటనల్లో భారత వైఖరిని విశ్లేషకులు, మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇజ్రాయిల్-అమెరికా దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్య జరిగినప్పుడు భారత్ స్పందించలేదు. భారత్ చాలా ఏండ్లు పెట్టుబడి పెట్టిన చాబహార్ పోర్టు నిర్వహణ నుంచి అమెరికా ఒత్తిడితో వెనక్కి వెళ్లింది. వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన అమెరికా తీరును కూడా భారత్ ఖండించలేదు. పాలస్తీనా విషయంలో ఇక భారత్ మౌనం తీవ్ర విమర్శల పాలైంది.

పైగా ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే చర్యలను తీసుకుంది. ఇటీవలే మోడీ ఆ దేశంలో కూడా పర్యటించారు. మోడీ దౌత్యం ఎంతో ప్రభావవంతమైందని ప్రచారం చేసుకునే బీజేపీ.. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలతో వస్తున్న నష్టాన్ని మాత్రం విస్మరిస్తోంది. కేంద్రం తీరుతో హార్ముజ్ జలసంధి ద్వారా వచ్చే చమురు (భారత్ అవసరాల్లో సుమారు 50 శాతం), గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న సుమారు 90 లక్షల మంది భారతీయులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులు చెప్తున్నారు.

**మోడీ సర్కారు తీరుపై విమర్శలు**

మోడీ ప్రభుత్వం అంత ర్జాతీయంగా అనుసరిస్తున్న విధానాలతో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులను భారత్ ఖండించకపోవడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హత్యపై మోడీ మౌనాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ విధానం భారత్‌కు ఏ మాత్రమూ సరికాదని విమర్శిస్తున్నాయి.

**'భారత ప్రతిష్టను దిగజార్చుతుంది'**

ప్రపంచ రాజకీయాల్లో ఇప్పుడు అంతర్జాతీయ చట్టాల కంటే పవర్ పాలిటిక్స్‌కు ప్రాధాన్యత పెరుగుతున్నది. అమెరికా కూడా అదే విధానాన్ని అనుసరిస్తోందని పరిశీలకులు చెప్తున్నారు. కాబట్టి భారత విదేశాంగ విధానంలో మూల సిద్ధాంతాలు అవసరమని సూచిస్తున్నారు. కేవలం తాత్కాలిక ప్రయోజనాల కోసం తీసుకునే నిర్ణయాలు చివరకి దేశ ప్రభావాన్ని తగ్గించవచ్చని హెచ్చరిస్తున్నారు. ఇది ప్రపంచంలో భారత ప్రతిష్టను దిగజార్చుతుందని చెప్తున్నారు.

## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

(మొదటిపేజీ తరువాయి)

ఏకో పార్కు టూరిజం కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే బుద్వేల్ నుంచి నాచారం వరకు రూ.488 కోట్లతో 250 ఫీట్ల వెడల్పుతో నిర్మించనున్న నేషనల్ హైవే 167 రేడియల్ రోడ్డు-2 పనులనూ ప్రారంభించారు. అనంతరం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. హైదరాబాద్ నగరానికి చారిత్రక నేపథ్యం ఉందని గుర్తు చేశారు. చార్మినార్, గోల్కొండ, మక్కా మసీద్, ఉస్మానియా ఆస్పత్రి, ఉస్మానియా కాలేజ్‌తోపాటు అనేక అద్భుత నిర్మాణాలు ఉన్నాయన్నారు. హిమాయత్ సాగర్ వద్ద నిర్మించిన ఏకో పార్కు అద్భుతమైనదని తెలిపారు.

వినోదం, ఆహ్లాదం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి రావాల్సిన అవసరం లేకుండా.. ఇక్కడే వివిధ ప్రాంతాల ప్రజలు వచ్చి ఈ ప్రాంతాన్ని సందర్శించే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దామని అన్నారు. పర్యాటక కేంద్రంగా హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించి సామాన్యులకు, అన్ని వర్గాలకూ అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల పర్యావరణహితమైన సౌకర్యాలతో ఏర్పాటు చేశామని తెలిపారు. పెద్ద నిర్మాణమైనా దాని నిర్వహణ సరిగ్గా లేకపోతే.. త్వరలోనే పాడవుతుందని అన్నారు. నాటి నైజాం వరదల నివారణ కోసం నిర్మించిన గొప్ప చారిత్రాత్మకమైన మూసీ.. నేడు మురికి కుంపగా మారిందని తెలిపారు. గత పాలకులు దాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో మూసీ నదిని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందించి, అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తుంటే.. బీఆర్‌ఎస్ నాయకులు గుంపులు గుంపులుగా అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 40ఏండ్ల పాటు వారి కుటుంబం అధికారంలో ఉండి ఈ ప్రాంతంలో ప్రజల అభివృద్ధిని అడ్డుకోవడం ఓ మాజీ మంత్రికే చెల్లిందని అన్నారు.

**మూసీ, రేడియల్ రోడ్డు బాధితులను ఆదుకుంటాం**

రంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మూసీ రివర్ ఫ్రంట్‌లో కొంతమంది భూములు కోల్పోతున్నారని, ఆపార్ట్‌మెంట్లు, రేడియల్ రోడ్డు కింద భూములు కోల్పోతున్న వారికి అండగా ఉంటామని సీఎం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాల మాదిరి వాళ్ళను రోడ్డుకు వదిలేసే పరిస్థితి లేదని, మెరుగైన నష్టపరిహారం ఇచ్చి భవిష్యత్తులో మరోచోట భూములు కొనుక్కునే విధంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సూచన మేరకు ఎక్కడైతే భూములు కోల్పోతారో అక్కడే అదే ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వం చేస్తోందన్నారు. ఐదేండ్లలో రంగారెడ్డి జిల్లా రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయని స్పష్టం చేశారు. శంషాబాద్‌లో అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణంతో ఇక్కడి నుండే బుల్లెట్ రైలు వెళుతుందని, దానికి కావాల్సిన అనుమతులు వచ్చాయని తెలిపారు. బహదూర్‌గూడలో మెట్రో స్టేషన్ ఏర్పాటు జరుగుతుందని, రేడియల్ రోడ్డుతో రంగారెడ్డి జిల్లా వివిధ ప్రాంతాలు పూర్తిగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. శంషాబాద్‌తోపాటు షాబాద్‌లోని చందనవెల్లి పారిశ్రామికవాడ, సీతారాంపూర్ పరిశ్రమ, కావాలాచర్ల పారిశ్రామిక వాడను లింకు చేస్తూ రూ.488కోట్లతో 81 కిలో మీటర్ల రేడియల్ రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు. మూసీ రివర్ ప్రక్షాళనతో మురుగు ప్రక్షాళన జరగడమే కాకుండా.. 24 గంటల పాటు వ్యాపారాలు, ఉపాధి జరిగే విధంగా కార్యక్రమాన్ని రూపొందించి, ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ నెల 8 నుంచి 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం 99 రోజులపాటు జరుగుతుందని, ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, చల్ల నర్సింహరెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ భీకరపోరు

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోగించిన రెండు డ్రోన్లను ఇరాన్ సైన్యం కూల్చివేసింది. జోర్డాన్‌లోని ఇర్బిత్ నగరంపై ఇరాన్ డ్రోన్ల దాడి చేసింది. వీటిలో అనేక డ్రోన్లను జోర్డాన్ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకొంది. రియాద్‌కు తూర్పు వైపున ఇరాన్ ప్రయోగించిన మూడు డ్రోన్లను కూల్చివేశామని సౌదీ అరేబియా చెప్పింది. కాగా ఇజ్రాయిల్ వాణిజ్య కేంద్రం టెల్ అవీవ్‌లో శుక్రవారం అనేక పేలుడు శబ్దాలు విన్పించాయి. ఇరాన్ తాజాగా ప్రయోగించిన క్షిపణులను కనుగొన్నామని ఇజ్రాయిల్ తెలిపింది. ఇజ్రాయిల్, అమెరికా సేనల దాడిలో ఇరాన్‌లో 3,600కు పైగా నివాస గృహాలు, వాణిజ్య-సేవా కేంద్రాలు, మందుల దుకాణాలు దెబ్బతిన్నాయని రెడ్‌క్రాస్ చెప్పింది. రెడ్ క్రిసెంట్‌కు చెందిన తొమ్మిది భవనాలకు కూడా నష్టం వాటిల్లింది. మరోవైపు హెజ్బొల్లా కూడా దాడులను తీవ్రతరం చేసింది. దక్షిణ లెబనాన్‌లోని ఖియామ్ పట్టణం వైపు వస్తున్న ఇజ్రాయిల్ సైనిక వాహనాలపై దాడి చేసింది. పశ్చిమాసియాలో సైనిక, ఆర్థిక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ యుద్ధం ఆర్థిక మార్కెట్లను కుదిపివేసిందని చెప్పింది. కాగా అమెరికా, ఇజ్రాయిల్‌లతో యుద్ధం మొదలైన తర్వాత మొదటిసారిగా ఇరాన్ ప్రజలు పెద్ద ఎత్తున టెహ్రాన్‌లోనూ, దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ శుక్రవారం ప్రార్థనలు జరిపారు. అటు ఇజ్రాయిల్, అమెరికా సేనలు ఇరాన్‌పై దాడులను ఉధృతం చేశాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్, లెబనాన్ రాజధాని బీరుట్‌పై బాంబుల వర్షాన్ని కురిపించాయి. షిరాజ్ నగరంలోని నివాస ప్రాంతంపై జరిగిన దాడిలో 20 మంది మరణించగా 30 మంది గాయపడ్డారు.

సెంట్రల్ టెహ్రాన్‌లో ఇరాన్ సైన్యానికి చెందిన మిలిటరీ అకాడెమీపై దాడి జరిగినట్లు తెలుస్తోంది. గురువారం రాత్రి ఇరాన్ ప్రయోగించిన ఆరు బాలిస్టిక్ క్షిపణులను నేలకూల్చామని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. లెబనాన్ రాజధాని బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలలోని హెజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ సైన్యం కనీసం 11 వైమానిక దాడులు జరిపింది. కాగా ఇరాన్‌కు చెందిన డ్రోన్ వాహక నౌకపై అమెరికా దాడి చేసినట్లు సమాచారం. తమ సైన్యం తొలి దశ పోరులో శత్రువులను ఆశ్చర్యకరమైన దెబ్బ తీసిందని, తదుపరి దశలో మరిన్ని ఆశ్చర్యకరమైన ఘటనలు జరగబోతున్నాయని ఇజ్రాయిల్ రక్షణ దళాల అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తెలిపారు. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలను, క్షిపణి లాంచర్లను పెద్ద ఎత్తున నష్టపరిచామని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. టెహ్రాన్‌పై దాడులను ఉధృతం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేథ్ హెచ్చరించారు. కాగా తన సరిహద్దు ప్రాంతంలోని విమానాశ్రయాన్ని, పాఠశాలను లక్ష్యంగా చేసుకొని ఇరాన్ దాడులు జరపడంతో ఆ దేశం నుంచి దౌత్య సిబ్బందిని వెనక్కి రప్పిస్తున్నామని అజర్‌బైజాన్ తెలిపింది.

**200 మంది చిన్నారులు బలి**

మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం అనేక మంది చిన్నారుల ప్రాణాలను బలిగొంటోంది. ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఒక్క ఇరాన్‌లోనే 181 మంది చనిపోయారు. లెబనాన్‌లో ఏడుగురు, ఇజ్రాయిల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృత్యువాత పడ్డారు.

**ఇప్పుడప్పుడే భూతల దాడులు జరపం : ట్రంప్**

ఇరాన్‌పై ఇప్పుడప్పుడే భూతల దాడులు జరపబోమని, దాని గురించి ఆలోచించడమే వృథా అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అమెరికా, ఇజ్రాయిల్ సేనలు భూతల దాడులకు దిగితే వినాశనం తప్పదంటూ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చేసిన హెచ్చరికలపై ఆయన స్పందించారు. ఇరాన్ ఇప్పటికే పూర్తిగా నష్టపోయిందని, దాని సైనిక సామర్థ్యం బాగా బలహీనపడిందని చెప్పారు. 'వారు తమ నౌకాదళాన్ని కోల్పోయారు. వారు కోల్పోవాల్సిందంతా ఇప్పటికే కోల్పోయారు' అని అన్నారు.

**దీర్ఘకాల యుద్ధానికి సిద్ధం : ఇరాన్**

దీర్ఘకాల యుద్ధానికి ఇరాన్ పూర్తి సంసిద్ధంగా ఉన్నదని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలిపింది. ఇప్పటి వరకూ యుద్ధంలో వాడని అత్యాధునిక ఆయుధాలను త్వరలోనే ఉపయోగిస్తామని బ్రిగేడియర్ జనరల్ అలీ మహమ్మద్ నెయినీ చెప్పారు. తదుపరి దాడులలో ఇరాన్ శత్రువులకు 'బాధాకరమైన ఎదురు దెబ్బలు' తప్పవని హెచ్చరించారు.

**అందులో మా సాయం లేదు : భారత్**

శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై అమెరికా జరిపిన దాడికి తాము సహకరించినట్లు వచ్చిన వార్తలను భారత్ తోసిపుచ్చింది. ఇలాంటి వార్తలు నిరాధారమైనవని నౌకాదళానికి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అమెరికా అధికారులకు కానీ, సైన్యానికి కానీ భారత్ ఎలాంటి సాయం అందించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత్-అమెరికా మధ్య ప్రస్తుతం ఉన్న కమ్యూనికేషన్, లాజిస్టిక్ ఒప్పందాలు అలాంటి పరిస్థితులకు వర్తించబోవని అన్నారు.

కాగా పశ్చిమాసియాలో తలెత్తిన సంక్షోభం కారణంగా ఇబ్బంది పడుతున్న దేశీయ ఎగుమతిదారులకు అన్ని రకాలుగా సాయం చేస్తామని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ చెప్పారు. రోజువారీ సమీక్ష నిమిత్తం ప్రభుత్వం అంతర్ మంత్రిత్వ బృందాన్ని ఏర్పా టు చేసిందని తెలిపారు. ఇదిలావుండగా ఖమేనీ మృతికి సంతాప సూచకంగా న్యూఢిల్లీ లోని తన రాయబార కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఇరాన్ అవనతం చేసింది. రాయబా ర కార్యాలయంలో సంతాప సమావేశాన్ని నిర్వహించింది. ఈ ప్రార్థనా సమావేశానికి ఎంపీ కపిల్ సిబల్ హాజరయ్యారు. రైసినా డైలాగ్ సందర్భంగా న్యూఢిల్లీలో శుక్రవారం ఇరాన్ విదేశాంగ మంత్రి సయీద్ ఖటిబ్‌జాదెహ్ తో సమావేశమయ్యానని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు.

**పార్లమెంటులో చర్చించాలి : కాంగ్రెస్ డిమాండ్**

రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వచ్చే వారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితిపై పూర్తి స్థాయి స్వల్ప కాలిక చర్చ నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం తరఫున ఓ ప్రకటన చేసినంత మాత్రాన సరిపోదని అభిప్రాయపడింది. అంతర్జాతీయ వ్యవహారాల విషయంలో భారత్ అనుసరిస్తున్న ప్రస్తుత వైఖరి ఇంత బలహీనంగా ఎన్నడూ లేదని కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ విమర్శించారు.

**కేరళీయుల ప్రయాణ కష్టాలు తీర్చండి : పినరయి**

యుద్ధం కారణంగా పశ్చిమాసియా నగరాలలో చిక్కుబడిపోయిన కేరళ వాసుల ప్రయాణ కష్టాలు తీర్చాలని, ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. పశ్చిమాసియా దేశాలలో ప్రవాస కేరళీయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ఓ లేఖ ద్వారా ప్రధాని దృష్టికి తెచ్చారు. 'స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం లేక అనేక మంది ప్రవాసీలు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా దేశాల నుంచి తగినన్ని విమానాలు నడవడం లేదు. దీంతో కేరళీయులు సహా వేలాది మంది భారతీయులు అక్కడే చిక్కుబడిపోయారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని విమాన సర్వీసులు పెంచేలా చూడాల్సి ఉంది' అని గురువారం రాసిన లేఖలో పినరయి తెలిపారు.

**ఇరాన్ నావికులకు శ్రీలంక ఆశ్రయం**

ఇరాన్ నౌకపై అమెరికా ప్రాణాంతక టార్పెడో దాడి చేసి సముద్రంలో పేల్చివేసిన నేపథ్యంలో ఆ దేశానికే చెందిన మరో నౌకలోని సిబ్బందికి శ్రీలంక ఆపన్నహస్తం అందించింది. అమెరికా దాడి నుంచి తమను కాపాడాలంటూ 200 మంది ఇరాన్ నావికులు చేసిన అభ్యర్థనపై స్పందించిన శ్రీలంక ప్రభుత్వం వారికి ఆశ్రయం కల్పించింది. 'మా ప్రాణాలు ఎలాంటివో వారివీ అలాంటివే' అని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిశనాయకే చెప్పారు. ఆపన్నుల ప్రాణాలను కాపాడడానికే ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

**మానవతావాద అత్యవసర పరిస్థితి : ఐరాస**

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని 'మానవతావాద అత్యవసర పరిస్థితి'గా ఐక్యరాజ్యసమితికి చెందిన శరణార్థి సంస్థ ప్రకటించింది. దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పింది. కాగా అన్ని పక్షాలు వెనక్కి తగ్గి శాంతి స్థాపనకు అవకాశం ఇవ్వాలని ఐరాస హక్కుల చీఫ్ ఓల్కర్ టర్క్ కోరారు.

## గ్రామ్‌జీతో కొత్త సమస్య

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఇస్తోందని, తొలిసారి ప్లాంటు లాభాల్లోకి వచ్చిందని అన్నారు. నీటి భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు రూ.3850 కోట్లు ఖర్చుపెట్టి అనంతపురం జిల్లాకు 55 టిఎంసిలు తీసుకెళ్లామని తెలిపారు. భూగర్భ జలాలు పెరగడంతో వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గిందని, గత పాలకులు ప్రజలపై రూ.32 వేల కోట్ల భారాలు వేశారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఐదు లక్షల మందిని మహిళా పారిశ్రామివేత్తలుగా చేస్తామని తెలిపారు.

**16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా నిషేధంపై చర్చ**

16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే అంశంపై చర్చిస్తున్నామని, 13 ఏళ్లలోపు వారికి ఖచ్చితంగా నిషేధిస్తామని చంద్రబాబు చెప్పారు. సాంకేతికతను చక్కడా వాడుకుంటే ఆయుధంగా ఉంటుందని, వ్యసనంలా మారితే ప్రమాదంగా మారుతుందని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అందరితో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదని పేర్కొన్నారు. వైట్‌కాలర్ నేరాలు పెరిగాయని, డిజిటల్ క్రైమ్స్, సోషల్‌మీడియాలో సైకోలు అరాచకం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడితే అదే వారికి చివరిరోజు అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని తెలిపారు. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

సుప్రీం కోర్టు అనుమతితో బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉగాది నాటికి మూడు లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు తీసుకుంటున్నామని సిఎం చెప్పారు. హెల్తీ, వెల్తీ హ్యాపీ సొసైటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. యోగా, నేచురోపతిని జోడించి ప్రజారోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంక్షేమాన్ని సంరక్షిస్తామని పేర్కొన్నారు.

## అసైన్డ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్- సూర్య వాస్తవం

రాష్ట్రంలో అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా లిడ్‌క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, కాచిగూడ నింబోలిఅడ్డలో బాబూ జగ్జీవన్‌రాం ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తామనీ, దానికి సంబంధించిన ప్రక్రియను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈ విషయంలో సీఎస్‌తో సమీక్షించాలని మంత్రులు దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్‌లకు సూచించారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిలోపే వాటికి అవసరమైన నిధులు విడుదల చేస్తామని చెప్పారు. మహాభారతంలో మిత్రుడు బార్బరీకుని కోసం సర్వం ఒడ్డి, ఊపిరిపోయే వరకు నిలబడి మిత్రధర్మం నిర్వహించిన కర్ణునిలా మాదిగలకు అండగా ఉంటానని మాటిచ్చారు. కర్ణుని లక్షణం బలహీనుల పక్షాన నిలబడి పోరాడే లక్షణమనీ, అందుకే బలహీనులైన మాదిగల పక్షాన రాజకీయంగా నిలబడ్డానని సీఎం తెలిపారు. తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో శుక్రవారం నిర్వహించిన ధన్యవాద సభలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమంలో మొదట్నుంచి తన వంతు సాయం చేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. వర్గీకరణ కోసం గతంలో అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇస్తే నాటి ప్రభుత్వం తనను బయటికి పంపించిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన రావడంలో మాదిగలు అండగా నిలబడ్డారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కొన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించినట్టు చెప్పారు. ముఖ్యంగా సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వడంతో వెనువెంటనే వర్గీకరణ కోసం అవసరమైన చర్యలను తీసుకున్నట్టు సీఎం తెలిపారు. అదే క్రమంలో పదోన్నతుల్లో వర్గీకరణ, లిడ్‌క్యాప్ భూముల రక్షణ, అసైన్డ్‌ల్యాండ్స్ సమస్యలు అన్నింటినీ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. పరిష్కరించే క్రమంలో వెనుక నుంచి తనపై జరిగే దాడిలో అండగా నిలబడాలని ఆయన కోరారు. మాదిగల హక్కులకు లిఖితపూర్వకంగా చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదనీ, అవి చివరి పేదవారి వరకు చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులుగా మీదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంచేందుకు ప్రభుత్వం వద్ద భూముల్లేవనీ, నజరానాలు ఇచ్చేందుకు నిధులు లేవనీ, నాణ్యమైన విద్యనందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నామని చెప్పారు. నాణ్యమైన విద్యతో ఐఏఎస్, ఏపీఎస్, ప్రజా ప్రతినిధులుగా ఎదిగి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.

**పదోన్నతుల్లో వర్గీకరణను పరిశీలిస్తాం : మంత్రి దామోదర రాజనర్సింహ**

పదోన్నతుల్లో వర్గీకరణ అమలు డిమాండ్‌ను పరిశీలిస్తామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత కలిగిన నాయకుడనీ, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అన్ని ఒత్తిడులను తట్టుకుని ముందుకెళ్లారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం, సామాజిక భద్రతను అందించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని తెలిపారు.

# సంపాదకీయం




## యుద్ధం కూడా ఎన్నికల అస్త్రమే

ఇరాన్ అణు కార్యకలాపాలు ఆపడం లేదని అమెరికా మిడిల్ ఈస్ట్‌లో అగ్ని పుట్టించింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులు చేస్తోంది. తొలిరోజు దాడిలోనే సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణించాడు. దీంతో ఇరాన్ కూడా ప్రతిదాడులు తీవ్రతరం చేసింది. అమెరికాకు అండగా నిలిచిన సున్నీ జనాభా అధికంగా ఉండే గల్ఫ్ దేశాలపై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయాన్ని అటాక్ చేసింది. ఇక సౌదీ అరేబియాలోని ఆరామ్‌కో రిఫైనరీపై దాడిచేసింది. దీంతో ఆయిల్ ఉత్పత్తి, శుద్ధి నిలిచిపోయాయి. మరోవైపు ఆర్మూజ్ జలసంధి మూసివేసింది. ఈ క్రమంలో కేంద్రం గల్ఫ్ దేశాల్లోని భారతీయలను కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చాలా మందిని స్వదేశానికి రప్పించింది. యుద్ధం నేపథ్యంలో దేశంలో ఆయిల్ సంక్షోభం తలెత్తకుండా ప్రణాళికలు రూపొందిస్తోంది.

ఈ తరుణంలో దేశంలోని విపక్ష పార్టీలు లౌకికవాదం ముసుగులో మోదీ టార్గెట్‌గా కేంద్రంపై విమర్శలు చేస్తున్నాయి.ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా చంపేసిందని దీనిని ప్రధాని మోదీ ఖండించాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ డిమాండ్ చేశారు. ఒక దేశా అధినేతను చంపితే మోదీ అమెరికాకు లొంగిపోయి మౌనం పాటిస్తున్నాడని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇజ్రాయెల్, అమెరికా యుద్ధాన్ని ఖండించాలని డిమాండ్ చేశారు.ఖమేనీ హత్య తర్వాత ప్రపంచ వ్యాప్తంగా షియాలు నిరసన తెలిపారు. భారత దేశంలోని జమ్మూ కశ్మీర్‌లో, మిగతా కొన్ని ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు తీశారు. జమ్మూ కశ్మీర్‌లో ర్యాలీ ఉద్రికతతకు దారితీసింది. అయితే విపక్షాలు ఈ ర్యాలీలకు మద్దతు తెలిపాయి. అయితే ఇదంతా ఎందుకుం అంటే తమ ఓటు బ్యాంకు అయిన ముస్లింల కోసమే. ఇరాన్ యుద్ధం సాకుతో ముస్లింలకు అండగా ఉండడంతోపాటు మోదీని టార్గెట్ చేయడం ద్వారా తమ ఓటు బ్యాంకు బలపడుతుందని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌తోపాటు వామపక్షాలు, ఇతర ప్రాంతీయ విపక్ష పార్టీలు భావిస్తున్నాయి.అయితే విపక్షాలు గమనించాల్సింది ఏమిటంటే.. ఈ యుద్ధం మొదట ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య మొదలైంది. కానీ, తర్వాత ఇరాన్ సున్నీలను టార్గెట్ చేస్తూ గల్ఫ్ దేశాలపై దాడులు చేయడంతో ఇప్పుడు సున్నీలు, షియాల మధ్య యుద్ధంగా మారింది. మన దేశంలో ముస్లిం జనాభాలో 85 శాతం సున్నీలే. షియాలతోపాటు మిగతా చిన్నచిన్నచిన్న ఇస్లామిక్ మతాలు కలిపి 15 శాతం ఉన్నాయి. షియాలకు మద్దతు తెలుపుతున్న దేశంలోని విపక్ష పార్టీలు. 85 శాతం ఉన్న సున్నీలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నామన్న విషయాన్ని విస్మరిస్తున్నాయి.దేశంలోని కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అస్సాంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. బెంగాల్, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో ముస్లిం జనాభా ఎక్కువ. ఇందులోనూ సున్నీలే 90 శాతం విపక్షాలు షియాలకు మద్దతుగా నిలవడం ద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నీల ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మోదీ వ్యతిరేక ముస్లింలు మాత్రమే విపక్షాలకు మద్దతు తెలుపుతారని, షియా వ్యతిరేక సున్నీలు మద్దతు ఇచ్చే అవకాశం ఉండదని పేర్కొంటున్నారు.

ఇరాన్ అణు కార్యక్రమాలు నిర్వహిస్తోందని, శాంతియుతంగా చర్చలు జరిపినా మారడం లేదని అగ్రరాజ్యం అమెరికా యుద్ధం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తోంది. తొలి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని చంపేసింది. దీంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌లు, రాయబార కార్యాలయాలు, ఆర్థిక మూలాలు లక్ష్యంగా వైమానిక దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పైనా యుద్ధం కొనసాగిస్తోంది. ఒమాన్ మినహా ఏడు ముస్లిం దేశాలు అమెరికా అనుకూలంగా ఉండటంతో యుద్ధం సుదీర్ఘంగా సాగే అవకాశం కనిపిస్తోంది. 'ఖమేనీ హత్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయి, శత్రువులు ఏడ్వాల్సిందే' అని ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్?4' పేరుతో పశ్చిమాసియాలో 27 అమెరికా స్థావరాలపై, యూఏఈలో జబెల్ అలీ పోర్టు, అబుదాబి విమానాశ్రయం, బుర్జ్ ఖలీఫాపై క్షిపణులు ప్రయోగించారు. బహ్రెయిన్, కువైట్‌లో సైరన్లు మోగిపోయాయి. ఇదిలా ఉంటే ఈ యుద్ధం నుంచి భారత్ కూడా చాలా విషయాలు తెలుసుకోవాలి. అందులో ముఖ్యమైనవి ఐదు.ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ నుంచి సౌదీ, యూఏఈ, ఖతార్ వరకు ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఈ యుద్ధంలో పూర్తిగా విఫలమయ్యాయి. చైనా నుంచి తెచ్చుకున్న ఇరాన్ సిస్టమ్ కూడా డ్రోన్‌లు, క్షిపణులను అడ్డుకోలేదు, హెచ్చరికలు ఇవ్వలేదు. దుబాయ్, షార్జా, బహ్రెయిన్‌లో అమెరికా బేస్‌లు ఒకేసారి దాడి ఎదుర్కొన్నాయి. భారత్‌తోపాటు ప్రపంచ దేశాలు ఈ సాంకేతికతలపై పునరాలోచన చేయాలి.ఇరాన్ ప్రజల మద్దతు, మిసైల్ స్టాక్ ఉన్నంతవరకు ఇరాన్ పోరాటం కొనసాగించే అవకాశం కనిపిస్తోంది.

పరాజయం అంగీకరించే సూచనలు కనిపించడం లేదు. సుదీర్ఘ యుద్ధంతో అమెరికా, ఇరాన్‌తోపాటు అమెరికా మద్దతు ఇస్తున్న ముస్లిం దేశాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఇరాన్ 'యుద్ధం మీరు మొదలుపెట్టారు, మేం ముగింపు పలుకుతాం' అని హెచ్చరిస్తోంది.ఇక ఈ యుద్ధంలో న్యూక్లియర్ శక్తి ఉన్న పాకిస్తాన్ ఆటలో అరటిపండుగా మారింది. సౌదీతో డిఫెన్స్ అగ్రిమెంట్ చేసుకుంది. యూఏఈతో కూడా రక్షణ ఒప్పందాలు చేసుకుంటూ ఇజ్రాయెల్ పక్షాన హమాస్‌కు వ్యతిరేకంగా సిద్ధమైంది. ఏ పక్షాన అని తెలియకుండా మౌనంగా ఉంది. మరోవైపు ఎవరూ పాకిస్తాన్‌ను సాయం అంగడం లేదు. కనీసం పట్టించుకోవడం లేదు.రంజాన్ మాసంలో జరిగిన యుద్ధం షియాలను ఇరాన్ పక్షాన, సున్నీలను (సౌదీ, యూఏఈ తదితరులు) అమెరికా?ఇజ్రాయెల్ వైపు నడిపింది. ఖమేనీ మరణానికి షియాలు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు చేశారు, సున్నీలు మౌనంగా ఉన్నారు. ముస్లిం ఐక్యతకు ఈ యుద్ధం తీవ్ర దెబ్బ తీసింది.మొత్తంగా భారత దేశంలో విపక్షాల తీరు చూస్తుంటే.. యుద్ధం సాకుతో ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. అలా కాకుండా దేశం కోసం, అదే సమయంలో తమకు అనుకూలంగా ఉండే అంశాలపై మాట్లాడితే కొంత లబ్ధి కలుగుతుంది.




# ఆహార భద్రత గాలికే...!

- తినే తిండి.... తాగే పాలు భద్రంగా ఉన్నాయా...?
- తరచుగా వెలుగులోకి కల్తీ పాల ఘటనలు
- నిద్రపోతున్న నియంత్రణ వ్యవస్థ
- అమలు కానీ ఆహార భద్రత చట్టం...!?
- ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న ప్రజా ఆరోగ్య సమస్య ....
- డా.ముచ్చుకోట సురేష్ బాబు అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక




అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం

ఆహార భద్రత ఏ ప్రభుత్వానికైనా అత్యంత ప్రాథమిక బాధ్యతల్లో ఒకటి. ప్రజలు తాగే పాలు, తినే తిండి భద్రంగా ఉన్నాయా అనే విషయంలో నమ్మకం లేకపోతే, పాలన పట్ల తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి. భారతదేశంలో తరచుగా వెలుగులోకి వస్తున్న పాల కల్తీ ఘటనలు, అలాగే నిద్రపోతున్న నియంత్రణ వ్యవస్థ, అమలు కాని ఆహార భద్రత చట్టాలు, ఆహార భద్రతను నిర్ధారించాల్సిన వ్యవస్థ ఇంకా సరైన స్థాయిలో పనిచేయడం లేదని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఈ వ్యవస్థాత్మక బలహీనతలను మరింత స్పష్టంగా చూపిస్తుంది. కాగితాలపై ఆహార పరీక్షా మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ, వాటి వాస్తవ సామర్థ్యం చాలా పరిమితంగా ఉంది. దాదాపు ఆరు కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో ప్రభుత్వ సేవలో ఉన్న ఫుడ్ అనలిస్టుల సంఖ్య చాలా తక్కువ. కాకినాడలోని జేఎన్‌టీయూ ఆహార పరీక్షా ప్రయోగశాలపై రాష్ట్రం అధికంగా ఆధారపడుతోంది. ఈ ప్రయోగశాల ఒకవైపు నియంత్రణ పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా, మరోవైపు విద్యా బాధ్యతలు కూడా నిర్వహించాల్సి వస్తుంది. స్వతంత్ర నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వమే, తన ఆహార భద్రత బాధ్యతలో కొంత భాగాన్ని విద్యాసంస్థపై మోపినట్లయింది. ఫలితంగా ఆధునిక పరికరాలు పూర్తిగా వినియోగంలోకి రాకపోవడం, నమూనాలు పరీక్ష కోసం దూర ప్రాంతాలకు పంపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఈ లోపం తీవ్ర పరిణామాలు రాజమహేంద్రవరం ఘటనలో విషాదకరంగా బయటపడ్డాయి. ఒకే వ్యాపారి సరఫరా చేసిన కల్తీ పాలు తాగినందున వందకుపైగా కుటుంబాలు ప్రభావితమయ్యాయి. తొమ్మిది మంది తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో ప్రాణాలు కోల్పోయారు. చిన్నపిల్లలు సహా పలువురు ఇంకా పదుల సంఖ్యలో వెంటిలేటర్ పై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ దుర్ఘటన తర్వాత కూడా కల్తీ పదార్థాన్ని గుర్తించడానికి రాష్ట్రం వెలుపల ఉన్న ప్రయోగశాలల నివేదికలు రావాల్సి వచ్చింది. స్థానిక స్థాయిలో తక్షణంగా పరీక్షించే సామర్థ్యం లేకపోవడం వల్ల, ప్రమాదాన్ని ముందుగానే అరికట్టాల్సిన వ్యవస్థ ప్రాణ నష్టాల తర్వాత మాత్రమే స్పందించింది.ఇలాంటి సమయంలో ఆహార భద్రత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యంగా ఉండాలి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుతం "డ్రాఫ్ట్ పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ"పై దృష్టి సారించింది. "పోషణ -- శిక్ష -- సురక్ష" ప్యాకేజ్ ద్వారా రాష్ట్రంలో మొత్తం ఫెర్టిలిటీ రేటును 1.5 నుంచి 2.1కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. మూడో బిడ్డకు ప్రోత్సాహకరంగా ప్రసవ సమయంలో ?25,000, ఐదేళ్ల పాటు ప్రతి నెల ?1,000 ఆర్థిక సహాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్య ఇవ్వాలని ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఈ విధానాన్ని ప్రవేశపెడుతూ, జననాల రేటు తగ్గిపోతే జపాన్, ఇటలీ, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ఎదురైన జనాభా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక జనాభా ప్రణాళిక అవసరమే అయినప్పటికీ, పాల కల్తీ వంటి తక్షణ ప్రజా ఆరోగ్య సమస్యలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని విమర్శకులు అంటున్నారు.దేశవ్యాప్తంగా కూడా పాల నాణ్యతపై ఆందోళన కలిగించే విషయాలు బయటపడుతున్నాయి. భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ నిర్వహించిన సర్వేలు, పెద్ద సంఖ్యలో పాల నమూనాలు నాణ్యత ప్రమాణాలను తీరకపోవడం చూపిస్తున్నాయి. పాలలో నీరు కలపడం అత్యంత సాధారణమైన కల్తీ విధానం. దీనివల్ల పాల పోషక విలువ తగ్గిపోవడమే కాకుండా, కలుషిత నీరు వాడితే పురుగుమందులు, భారీ లోహాలు వంటి హానికర పదార్థాలు కూడా చేరే ప్రమాదం ఉంది.కొన్ని నమూనాల్లో డిటర్జెంట్లు, యూరియా, స్టార్చ్, గ్లూకోజ్, ఫార్మలిన్ వంటి పదార్థాలు కూడా కనిపించాయి. ఇవి పాల మందాన్ని పెంచడానికి లేదా నిల్వకాలాన్ని పెంచడానికి ఉపయోగిస్తారు. అయితే ఇవి ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. వైద్య పరిశోధనలు చూపుతున్నట్లుగా, ఇటువంటి కల్తీ పదార్థాలు జీర్ణాశయ సమస్యలు, ఆహార విషబాధ, అవయవాల నష్టం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. మునుపటి సర్వేలు పరీక్షించిన నమూనాల్లో దాదాపు 70 శాతం నాణ్యత ప్రమాణాలను తీరలేదని సూచించాయి. అయితే అన్ని నమూనాలు ప్రమాదకరంగా ఉండేవి కావు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్వహించిన సమగ్ర జాతీయ సర్వేలో దేశవ్యాప్తంగా 6,432 నమూనాలను పరీక్షించారు. వాటిలో కొద్దిపాటి నమూనాల్లో మాత్రమే హైడ్రోజన్ పెరాక్సైడ్, డిటర్జెంట్లు, యూరియా వంటి ప్రమాదకర కల్తీలు కనిపించాయి. కానీ దాదాపు 41 శాతం నమూనాలు కొవ్వు, సాలిడ్ నాట్ ఫ్యాట్ వంటి ముఖ్య నాణ్యత ప్రమాణాలను తీరలేదని వెల్లడైంది.ఈ సర్వేలో 5.7 శాతం నమూనాల్లో అఫ్లాటాక్సిన్ ఎం1 అవశేషాలు కనిపించాయి. ఇది పశువులకు ఇచ్చే ఆహారంలో కలుషితం కారణంగా పాలలో చేరుతాయి. ఇది డెయిరీ వ్యవసాయం, సరఫరా నిర్వహణలో ఉన్న సమస్యలను సూచిస్తుంది. ఈ వివరాలు పాల భద్రత పాల నాణ్యత మధ్య ఉన్న ముఖ్యమైన తేడాను చూపిస్తున్నాయి. చాలా పాలు ప్రమాదకర స్థాయిలో కల్తీగా లేకపోయినా, నీరు కలపడం, పరిశుభ్రత లోపాలు, నియంత్రణ బలహీనతల కారణంగా నాణ్యత ప్రమాణాలను తీరడం లేదు.అనధికార విక్రేతల ద్వారా అమ్మే లూజ్ పాలు ప్యాకేజ్డ్ పాలను కంటే ఎక్కువగా కల్తీకి గురయ్యే అవకాశముంది. నగరాల్లో అధిక డిమాండ్ కారణంగా నాణ్యత లోపాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.పాలు భారతదేశంలో ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా వినియోగించే ఆహారం. అందువల్ల వాటి భద్రత నాణ్యతను నిర్ధారించడం కేవలం నియంత్రణ సమస్య కాదు, అది కీలకమైన ప్రజా ఆరోగ్య బాధ్యత. ప్రభుత్వాలు ఆహార పరీక్షా ప్రయోగశాలలను బలోపేతం చేయాలి, తగిన సంఖ్యలో నిపుణులను నియమించాలి, డెయిరీ సరఫరా వ్యవస్థపై కఠిన పర్యవేక్షణ అమలు చేయాలి.ఈ చర్యలు తీసుకోకపోతే, ప్రతి రోజు కోట్లాది వినియోగదారుల మనసులో ఒక ప్రశ్న మిగిలిపోతూనే ఉంటుంది: మనము తాగే పాలు నిజంగా భద్రమేనా?

### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల

## రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

**అమరావతి - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ శాసన సభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

# విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించాలి

## - టీడీపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ప్రభుత్వ ఉర్దూ పాఠశాల విద్యార్థులు పదోవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తేవాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు రూ 10 వేలు నగదును టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పాఠశాల హెచ్ఎం ప్రసాద్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలో ఉన్న సమస్య లను పరిష్కరించేందుకు తన దృష్టికి తీసుకొని వస్తే అ సమస్యలను టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తానని చెప్పారు. విద్యార్థుల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు కూడ పదోతరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక బద్దంగా చదవాలని కోరారు. ఉర్దూ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీలో సీటు సంపాధించాలని చెప్పారు. అనంతరం ఉర్దూ పాఠశాల తరుపున టిడిపి నేత షబ్బీర్ వలిని శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. తమ సహకారం ఎన్నడూ మరవలేమని హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గంగధర్ రెడ్డి, మహబూబ్ షరీఫ్, తక్కెల షరీఫ్, పాఠశాల కమీటి ఛైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య హైస్కూల్‌లో క్రీడా దినోత్సవం





**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లెలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో స్పోర్ట్స్ డే కార్య క్రమం ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పరుగుపందెం వంటి వివిధ క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పోటీ పడి అందరినీ ఆకట్టు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ నిత్యం సాధన చేస్తే అసాధ్యం కూడా సాధ్యం అవుతుందని విద్యార్థులను ప్రోత్స హించారు. క్రీడలు ఆడేటప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని, క్రమశిక్షణతో, జట్టు భావనతో ఆడాలని విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాల ఛైర్మన్ బి. చక్రపాణి రెడ్డి పావురాన్ని ఆకా శంలోకి ఎగురవేసి, అది శాంతి, స్వేచ్ఛ, ఐక్యతకు చిహ్నమని తెలియజేశారు.పాఠశాల డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేస్తూ చదువులోనూ, క్రీడలలోనూ ప్రతిభ కనబరచి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్రీడా దినోత్సవం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది అన్ని తెలియజేశారు.

# సతీష్ రెడ్డికి ఘనస్వాతం

## - మదరసాలో సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పులివెందుల - సూర్య వాస్తవం :** దారుల్-ఉలూమ్-తన్విరుల్- హుదా మదరసా వేల్పుల దగ్గర శుక్రవారం సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఓ.రసూల్, నూరుల్లా ఆధ్వర్యంలో మదరసా ప్రెసిడెంట్ అబ్దుల్లా మౌలానా, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి,లు వైసీపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సతీష్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి పూలమాల దుశాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మదరసలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం వైసిపి నాయకులు మదరసా పెద్దలు మాట్లాడుతూ సతీష్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని మదరసలోని పిల్లలు వైసిపి నాయ కులు కలిసి అల్లా దీవెనలు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్య క్రమంలో కో-ఆప్షన్ చంద్రమౌళి, మదరస కమిటీ సభ్యులు మత పెద్దలు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనాభా పెరుగుదలపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు

# విడ్డూరం, హాస్యాస్పదం

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** రాష్ట్రంలో జనాభా పెరగాలి. ఇది అత్యంత ఆవశ్యకం. జనాభా పెరుగుదల భారం కాదు. జనాభా సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం, విడ్డూరం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో 242 దేశాలు ఉన్నాయని, ప్రపంచ జనాభా 809 కోట్లని, అందులో భారతదేశం జనాభా 147 కోట్లని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటికే జనాభాలో చైనాను కూడా దాటి భారతదేశము ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది మొదటి స్థానంలో ఉన్న భారతదేశపు జనాభా 147 కోట్లు కాగా,రెండవ స్థానంలో ఉన్న చైనా జనాభా 142 కోట్లు కాగా,మూడవ స్థానంలో ఉన్న అమెరికా జనాభా కేవలం 34 కోట్లు మాత్రమే అని తులసి రెడ్డి వివరించారు.ప్రపంచ భూ విస్తీర్ణంలో భారత దేశపు విస్తీర్ణత 2.4శాతం కాగా, ప్రపంచ జనాభాలో భారతదేశపు జనాభా 18 శాతం అన్నారు. ప్రపంచ సగటు జనసాంద్రత చదరపు కిలోమీటర్ కు 55 మంది కాగా, భారత్ లో 488అన్నారు. చైనా జనసాంద్రత 151 కాగా, అమెరికా జనసాంద్రత 38 రష్యా జనసాంద్రత 9 అని తులసి రెడ్డి వివరించారు. ఇప్పుడు ఉన్న వారికే కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నాం. ఉపాధి, ఉద్యోగాలు దొరకడం లేదు. యువత మద్యానికి,డ్రగ్స్ కు, గంజాయి కి బానిసలై అసాంఘిక శక్తులుగా మారుతున్నారు. దేశంలో నిరుద్యోగం విలయ తాండవం చేస్తోంది.ప్రపంచంలో భారతదేశం తలసరి ఆదాయంలో 144 స్థానంలో, ఆకలి సూచికలో 101 వ స్థానంలో, సంతోష సూచికలో 144 స్థానంలో ఉన్నాం. ప్రపంచవ్యాప్తంగా లోకల్,నాన్ లోకల్ అనే భావన రోజు రోజుకు పెరుగుతా ఉంది. ఈ నేపథ్యం లో విదేశాలలో, దేశంలో ఇతర రాష్ట్రాలలో ఉద్యోగాలు ఉపాధి పొందిన మన యువత తిరిగి రాష్ట్రానికి రావలసిన పరిస్థితి ఉంది. ఉన్న వారికే ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేకపోతున్నాం. ఈ నేపథ్యంలో విదేశాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి తిరిగి వచ్చే వారికి ఎలా ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం అని తులసి రెడ్డి ప్రశ్నించారు.పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంది ముఖ్యమంత్రి గారి ఆలోచనా ధోరణి అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ తదితర దేశాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్య మంత్రి మాట్లాడుతున్నారు. ఈ పోలిక సమంజసం కాదు. ఇవి అభివృద్ధి చెందిన దేశాలు.తలసరి ఆదాయం మనకంటే అనేక రెట్లు ఎక్కువ.జనాభా తక్కువ.జన సాంద్రత తక్కువ.జపాన్ తలసరి ఆదాయం 34,713 డాలర్లు కాగా భారత్ తలసరి ఆదాయం 28 18 డాలర్లు మాత్రమే. జనాభా పెరుగుదలకు ఇది సరైన సమయం కాదు. ముఖ్యమంత్రి పునరాలోచించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

## - వ్యవసాయ శాఖ మంత్రికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నపం



**రాయదుర్గం- సూర్య వాస్తవం:** రాయదుర్గం నియోజక వర్గం పరిధిలో జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభింప చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చం నాయుడుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీలోని మంత్రి ఛాంబర్‌లో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత రబీ సీజన్లో అనంతపురం జిల్లాలో జొన్న, మొక్కజొన్న సాగు విస్తీర్ణం విస్తరించిందని వివరించారు. ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గంలో రైతులు ఈ రెండు పంటలను అత్యధిక విస్తీర్ణంలో సాగు చేశారని తెలిపారు. 5245 హెక్టార్లలో జొన్న పంట సాగు చేయగా 10,490 మెట్రిక్ టన్నుల దిగుబడి లభించిందని తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్ మద్దతుధర రూ.3699 ప్రకటించగా, బహిరంగ మార్కెట్లో కేవలం రూ.2500 మాత్రమే పలుకుతోందన్నారు. అలాగే మొక్కజొన్న 26868 హెక్టార్లను సాగు చేయగా 80,604 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.2400 కాగా, బహిరంగ మార్కెట్లో రూ.1650 నుండి రూ.1700కు కొనుగోలు చేస్తున్నార న్నారు. బహిరంగ మార్కెట్లో పంట దిగుబడులకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. ఈ పరిస్థితిని దళారీలు, ప్రైవేట్ వ్యాపారులు ఆసరా చేసుకుని రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ వారిని దోచుకుంటున్నారని వెల్లడించారు. రైతాంగం నష్టపోకుండా ఆర్థికంగా వారిని ఆదుకోవడానికి కనీస మద్దతు ధరపై పంట దిగుబడులు సేకరించేలా వెంటనే బొమ్మన హాల్, కణేకల్లు, రాయ దుర్గంలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

# శనిగల గోదామును పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

## - రైతుల నుండి 2వేల క్వింటాళ్ల కొనుగోలు





**లింగాల - సూర్య వాస్తవం :** లింగాల మండలంలో రైతులు నుండి కొనుగోలు చేస్తున్న శనిగల గోదామును లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం గోదామును పరిశీ లించారు. ఈ సందర్భంగాగోదాం ఇన్చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తెచ్చిన శనిగల నాణ్యతను ఆయన పరిశీలించారు. శనగల మూటలకు ట్యాగులు సక్రమంగా వేస్తున్నారా లేదా అని అడుగు తెలుసుకున్నారు. గోదాంకు మొత్తం ఎంత సరుకు వచ్చిందని గోదాం ఇన్చార్జిని గంగాధర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండల గోదాముకు శనిగలు 2000 కింటాలు 4 వేల మూటలు రావడం జరిగిందన్నారు. అందులో 342 బ్యాగులు ఒక లారీకి, 548 బ్యాగులు ఇంకొక లారీకి ఎత్తి మొత్తం 890 బ్యాగులు కడపకు పంపించడం జరిగిందన్నారు. రైతుల పండించిన శనిగలపంటకు ప్రభుత్వం 5875 రూపాయలు గిట్టుబాటు ధరను కల్పించిందన్నారు. రైతులు ఎవరు దళారులకు శనగలు వేసి మోసపోవద్దన్నారు. దళారులు 5300, 5400 రూపాయలతో కొనుగోలు చేస్తున్నారన్నారు. వారికి ఎవరికీ ఇవ్వకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోదాములకు రైతులు పండించిన శనగలను చేర్చాలన్నారు. మీరు వేసిన శనగలకు 15 రోజుల లోపల డబ్బులు మీ ఖాతాలో జమ అవడం జరుగుతుందన్నారు.



# నందీశ్వర స్వామి ఆలయంలో ఎస్‌వి సతీష్ రెడ్డి ప్రత్యేక పూజలు

## - అభిమానుల మధ్య వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వేముల - సూర్య వాస్తవం :** వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేముల మండలంలో నూతనంగా కొలువై ఉన్న శ్రీ నందీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల వైసీపీ నాయకులు మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమౌళి, కొంగనపల్లి రవికుమార్ ఇతర వైసీపీ నాయకులు నందీశ్వర స్వామి ఆలయంలో కలిసి దృశ్యాలువతో సత్కరించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలు కలగాలని వేడుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వాటిలో భాగంగా పులివెందుల చందమామ డాబా వద్ద వైసీపీ నాయకుడు చిన్న ఆధ్వర్యంలో మరియు పులివెందులలోని పాత మార్కెట్ జయమ్మ కాంప్లెక్స్ సాయి జోషిక క్లాత్ షోరూం దగ్గర కొంగనపల్లి రవికుమార్ ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి వైసీపీ అభిమానులు సతీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని భగవంతుని ఆశీస్సులతో రానున్న రోజులలో ప్రజలకు సేవలు అందించే విధంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాలపై విద్యార్థులకు అవగాహన

## - మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా పోలీసుల ఓపెన్ హౌస్





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని షాదీఖానాలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పోలీస్ శాఖ తమ దైనందిన విధుల్లో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతిక సాధనాలు ప్రదర్శనలో ఉంచారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది ప్రతి ఆయుధం యొక్క వినియోగం, పని విధానం, భద్రతా నియమాలు గురించి విద్యార్థులకు మరియు సందర్శకులకు వివరంగా తెలియజేశారు. పోలీసులు తమ విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాలు మరియు సాంకేతిక పరికరాల గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి ప్రత్యేకతలు ఏమిటి అనే విషయాలను కూడా వివరించారు. ప్రదర్శనలో .22 రైఫిల్, .410 మస్కెట్, .303 రైఫిల్, 7.62 ఎం.ఎం రా=, ఏకే-47, 5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్, 9 ఎం.ఎం కార్బైన్, .38 రివాల్వర్, 9 ఎం.ఎం పిస్టల్, 9 ఎం.ఎం గ్లాక్, వి.ఎల్ పిస్టల్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, ఎల్.ఎం.జి, 51 ఎం.ఎం మోర్టార్, హెచ్.ఇ 36 గ్రనేడ్, యాంటీ రయట్ గన్స్, గ్యాస్ గన్ వంటి ఆయుధాలతో పాటు బాడీ ప్రొటెక్టర్లు, ఫైబర్ లాఠీలు, హెల్మెట్లు, స్టోన్ గార్డులు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు (హెవీ, మీడియం, లైట్) వంటి రక్షణ పరికరాలు కూడా ప్రదర్శించారు. అదేవిధంగా డే మరియు నైట్ విజన్ బైనాక్యులర్లు, జి.పి.ఎస్ పరికరాలు, మెగాఫోన్లు, లెటర్ బాంబ్ డిటెక్టర్లు, డీఎస్ఎమ్‌డీ, హెచ్‌హెచ్ఎమ్‌డీ, ఎన్ఎల్‌జెడీ, నార్కో డిటెక్షన్ కిట్లు, బాంబ్ బ్లాంకెట్లు, బాంబ్ షీల్డ్‌లు, ఎక్స్‌ప్లోసివ్ డిటెక్టర్లు, యూవీ లైట్లు, క్లూస్ టీం ఉపయోగించే ఫుట్ ప్రింట్ లిఫ్టర్లు వంటి ఫోరెన్సిక్ పరికరాలను కూడా ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరికరాలుగా టెథర్డ్ డ్రోన్‌లు, డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, నెట్‌వర్క్ కెమెరాలు, సిమ్ బేస్డ్ కెమెరాలు, ఫిన్స్ (ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్‌వర్క్ సిస్టమ్), డీఎఫ్‌ఐడీ వంటి డిజిటల్ పరికరాలు కూడా విద్యార్థులకు చూపించారు. పోలీస్ డాగ్ స్క్వాడ్‌ను కూడా ప్రదర్శనలో ఉంచి వాటి పనితీరును వివరించారు. అంతేకాకుండా... సైబర్ సురక్ష వాహనంపై వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి దుష్ప్రభావాలు మరియు సైబర్ నేరాల అడ్డుకట్ట కోసం ఎలాంటి జాగ్రత్తలు చేపట్టాలో వీడియోలు చూపించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం, శక్తి బృందాల సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వర రెడ్డి, ఆర్.ఐ పవన్ కుమార్, మహిళా విభాగం సి.ఐ వెంకటేశ్వర్లు మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



**అనంతపురం విద్య - సూర్య వాస్తవం :** అనంతపురంలోని ప్రభుత్వ అర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శిబిరాన్ని రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సమన్వయంతో నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తూ అలాగే వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చలపతి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. రక్తదాన శిబిరంలో విష్ణుప్రియ, మాధవి, పల్లవి, అరుణ, రుహినాజ్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఇండియన్ రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ శిబిరంలో పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని యూత్ రెడ్ క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం కళాశాలలో నిర్వహించడం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే 18 సంవత్సరాల నిండినటువంటి వ్యక్తి రక్తదానంలో పాల్గొనవచ్చని రక్తదానం చేయడం వల్ల పాత రక్తం పోయి కొత్త రక్తం వస్తుందని, శరీరంలో కొవ్వు శాతం తగ్గుతుందని, అలాగే మన రక్తం వివిధ వ్యాధుల కొరకు స్క్రీనింగ్ అవుతుందని, వీటి అన్నిటికన్నా ఆత్మ తృప్తి ఉంటుందని అన్నారు. భవిష్యత్తు కాలంలో క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు వచ్చేటువంటి శాతం తగ్గుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి 78 యూనిట్లు రక్తం అందజేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు విద్యార్థినీ విద్యార్థులకు, బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి గిరిధర్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్య క్ర మాలు చేపట్టినప్పుడు చేయూ త నివ్వాలని కోరుకున్నారు.



# వేంపల్లి పోలీస్ స్టేషన్‌లో చైతన్య స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్

### - ఎస్ఐ తిరుపాల్ నాయక్

**వేంపల్లి - సూర్య వాస్తవం :** వేంపల్లి పోలీస్ స్టేషన్‌లో అనగా శుక్రవారం చైతన్య స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఎస్ఐ తిరుపాల్ నాయక్ వివరించారు. దీనిలో భాగంగా పిల్లలకి సిఐ, ఎస్సై, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ వారి విధులు, గదులు, వారిని ఏ విధంగా గుర్తించాలని వివరించారు. స్టేషన్ సంబంధిత రికార్డ్స్ అయినా ఎఫ్ఐ ఆర్ ఇండెక్స్ గురించి వివరించడమైనది. రిసెప్షన్ నందు ఎలా ఫిర్యాదులు తీసుకుంటారు అనే అంశం తెలపడం అయినది, శక్తి ఆప్ గురించి ఎమర్జెన్సీ డైల్ 1 1 2 గురించి పిల్లలకు అవగాహన కల్పించడమైంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా శుక్రవారం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే రాబోతున్న పిల్లలకి బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గురించి వివరించారు. ఇందువలన వారు కూడా పోలీస్ యూనిఫాం గల భయం దూరం చేసి ఫ్రెండ్లీ పోలీసింగ్ వల్ల వారు కూడా స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయగలరని నమ్మకాన్ని, ధైర్యాన్ని వాళ్ళకి ఇచ్చారు. ఈ తరుణంలో విహెచ్‌ఎఫ్ సెట్‌లో ఏ విధంగా మాట్లాడాలో తెలియజేసినట్లు వివరించారు.

# ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా శాంతి లాల్ బాధ్యతల స్వీకరణ



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా కె.శాంతి లాల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజీవలి నంద్యాలకు బదిలీ కాగా వాటి స్థానంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విఆర్‌ఓ ఉన్న శాంతి లాల్ ను పులివెందుల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడం, ట్రాఫిక్ పర్యవేక్షణ. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు ప్రధాన బాధ్యత. రద్దీ వేళల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, సిబ్బంది పనితీరును పర్యవేక్షించడం, ఆకస్మిక తనిఖీలు చేపట్టడం, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని, హెల్మెట్, సీటు బెల్ట్, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# వివాహ వేడుకలో తులసి రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి, వెన్నపూస పద్మజ కుమార్తె రేణుక రెడ్డికి, నంద్యాల పట్టణం వాస్తవ్యులు దుద్యాల శ్రీనివాసరెడ్డి, రమాదేవిల కుమారుడు రాహుల్ రెడ్డికి పులివెందుల ఎస్సీ ఎస్ ఆర్ కళ్యాణమండపంలో శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా వివాహం జరిగింది.రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బండారు వెంకటేశు, నామా వినయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అన్నిటికంటే ముఖ్యమైనది, పవిత్రమైనది అన్నారు. ఈ బంధానికి పెళ్లి చట్టబద్ధత, సామాజిక భద్రత కల్పిస్తుంది అన్నారు.

# కొత్త పోలీస్ స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం

### - కడప జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు



**లింగాల - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గంలోని లింగాలలో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవన పనులను శుక్రవారం కడప జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ లింగాలలో నిర్మాణంలో ఉన్న కొత్త పోలీస్ స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అందుకే ప్రస్తుతం పనుల పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు వచ్చి నట్లు వెల్లడించారు. ఇక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హోంమంత్రి హాజరవుతారా అనే ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ హోంమంత్రి వస్తారా లేదా అనే విషయం ఇంకా ఖరారు కాలేదన్నారు. అయితే ఇది పోలీస్ శాఖకు సంబంధించిన కార్యక్రమం కావడంతో హోంమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన సీఐ శంకర్ రెడ్డి



**వేంపల్లి - సూర్య వాస్తవం :** కడప ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ సీఐ సి.శంకర్ రెడ్డిని ఆర్కే వ్యాలీ సీఐగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్కే వ్యాలీ సీఐగా సి.శంకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ ఉలసయ్యను వీఆర్‌కు బదిలీ చేయడంతో ఆ స్థానంలో సి.శంకర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ప్రజలందరూ సహకరించాలన్నారు.

# దత్తాత్రేయ ఆలయంలో శాంతి పూజలు





**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి దత్త మహాయోగ పీఠం పీఠాధిపతి సురేంద్ర మహారాజ్,ఆలయ కమిటీ,వారి ఆధ్వర్యంలో మూడు రోజుల శాంతి పూజలు శుక్రవారం మొద లయ్యాయ. గురు ప్రార్థన, పుణ్యాహ వచనం, పంచాంగవ్య మేళనం,ప్రశనం, దీక్ష కంకణ ధారణ ఉదకశాంతి, గణపతి హోమం, వాస్తు హోమం శేషనథ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళ హారతి తీర్థ ప్రసాద పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతల అండదండలతో

# కుప్పంలో దర్జాగా కలప దోపిడి

- రాళ్ళబూదుగూరు పరిసర ప్రాంతంలో పది ఎకరాల యూకలిప్టస్ చెట్ల నరికివేతకు స్కెచ్ వేసిన ఘనుడు
- అధికార పార్టీ నేతల అండదండలతో నాలుగు లోడ్‌లు తరలిజేసిన కట్టెల మండి నిర్వాహకుడు
- ఎమ్మార్వోనే తరలించుకోమన్నారని విచారణకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి విస్తుపోయే నిజాలు వెల్లడించిన వైనం
- తాము ఎవరికి అనుమతులు ఇవ్వలేదన్న తహశీల్దారు
- ముఖ్యమంత్రి నియోజకవర్గంలో బరితెగించిన కేటుగాళ్లు



**శాంతిపురం – సూర్య వాస్తవం:** అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నియోజకవర్గం కుప్పం, ఈసారి కుప్పం నియోజక వర్గాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు.కానీ ముఖ్యమంత్రి కి స్థానిక నేతలు కొందరు అప్రతిష్ట తెచ్చే పనులు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే శాంతిపురం మండల పరిధిలోని రాళ్లబూదుగూరు పంచాయతీకి చెందిన సాతు గ్రామం వద్ద ధాత్రి అనే పరిశ్రమకు ప్రభుత్వం భూమిని కేటాయించింది. సుమారు 4 ఎకరాల 83 సెంట్లు పరిశ్రమ స్థాపన కోసం కేటాయించింది. ఈ భూమి మొత్తం పది ఎకరాలు ఉండగా అందులో మొత్తం యూకలిప్టస్ చెట్లను నాటారు. స్థానిక రాళ్ల బూదుగూరు గ్రామానికి చెందిన ఒక కట్టెలమండీ నిర్వాహకుడు అయాచితంగా వస్తుందని తెలిసి ఆ యూక్లిప్టస్ చెట్ల పైన కన్నువేశాడు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా చెట్లను నరికి తరలించడం మొదలుపెట్టాడు. ఇది గమనించిన కొందరు స్థానికులు పరిశ్రమ కోసం ఇచ్చినటువంటి భూముల్లో చెట్లను అక్రమంగా నరుకుతున్నటువంటి వ్యక్తిని ప్రశ్నించగా తనకు అధికార పార్టీ నేత అండదండలు ఉన్నాయని బెదిరించాడు. అంతేకాకుండా అధికారులు కూడా తనను చెట్లను నరికి తీసుకెళ్లమని చెప్పినట్లు బాహాటంగానే చెప్పాడు. దీంతో వారు స్థానిక వీఆర్వోకు పంచాయతీ కార్యదర్శికి ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. దీనిపై మీడియా వివరణ కోరగా స్పందించిన తహసిల్దారు ప్రకాష్ తాము ఎవరికి అనుమతులు ఇవ్వలేదని. అతను అక్రమంగా చెట్లను నరికి తరలిస్తున్నా డని అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా అక్రమంగా తరలించిన యూక్లిప్టస్ చెట్లను స్వాధీనం చేసుకొంటామని తహసిల్దారు ప్రకాష్ వెల్లడించారు. ఇదిలా ఉండగా ఈ విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వెనుకబాటుకు గురైన రాళ్ళబూదుగూరును అభివృద్ధికి చేసేందుకు కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొందరు చెడ్డపేరు తెస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అక్రమంగా కలప తరలింపుకు ప్రోత్సహించిన వారిపై పార్టీ అధినేత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఆర్జీయూకేటీ ఆర్కే ర్యాలీ అభినయత్రి 2కె 26 కల్చరల్ ఈవెంట్



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఆర్జీయూ కేటీఆర్కే వ్యాల్యూ ఇడుపులపాయలో అభినయత్రి 2కె 26 కల్చరల్ ఈవెంట్ గురువారం సాయంకాలం ఐఐఐటి ఆర్ కే వ్యాలీలో డైరెక్టర్ డాక్టర్ ఎవిఎస్ఎస్ కుమార స్వామి గుప్త, రిజిస్ట్రార్ డాక్టర్ అమరేంద్ర కుమార్ సంద్ర అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి రవి కుమార్, డీన్ రమేష్ కైలాష్ క్యాంపస్ నిర్వహణ ఇన్‌ఛార్జ్ అండ్ ఫాకుల్టీ కోర్డినేటర్ పవన్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. విద్యార్థులు ఈ సంస్కృతీక కార్యక్రమంలో శ్రీనివాస కళ్యాణం, మహాభారతం, కాంతారా వంటి మొదలగు ఘట్టలతొ నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, విద్యార్దులు ఆశక్తిగా తిలకించారు. ఆర్‌కే వ్యాలి పోలీసులు పాల్గొన్నారు.

## అరటి పంట అగ్నికి ఆహుతి

### - రైతు ఆవేదన





**పులివెందుల రూరల్ – సూర్య వాస్తవం:** పులివెందుల మండల పరిధి నల్లపరెడ్డిపల్లి గ్రామ సమీపాన శివ వైన్ షాప్ వెనుక వైపున ఉన్న అరటి తోటలో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన తోటను స్థానికులు గమనించి వెంటనే మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించగా ఫలితం లేక, వెంటనే ఫైర్ సిబ్బందికి చరవాణి ద్వారా తెలియజేయగా హుటాహుటిన ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించగా అప్పటికే సుమారు నష్టం వాటిలినట్లు తెలిపారు. వివరాలలోకి వెళితే నల్లపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు రాజారెడ్డికు చెందిన అరటి తోటలో సుమారు 4 వేల అరటి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయని, ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో తోట మొత్తం దగ్ధమైంది. దీంతో రైతుకు భారీ నష్టం వాటిల్లినట్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన నష్టంపై ప్రభుత్వం, అధికారులు స్పందించి సహాయం అందించాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని స్థానికులు తెలిపారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

### - సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య





**వేముల– సూర్య వాస్తవం:** వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భూమయ్యగారిపల్లె గ్రామము లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమంనిర్వహించి నిల్వ నీటిలో లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారి చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైంది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదల నివారణకు పాటించవలసిన చర్యల గురించి, వివరించి ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలను ఖాళీ చేసి, దోమల పెరుగుదలను అరికట్టాలని, రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని దోమలు మంచి నీటిలోనే గుడ్లు పెడతాయని, డెంగ్యూ దోమ పగటిపూటనే కూడుతాయి అని సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రమేష్ ఆరోగ్య కార్యకర్తలు, శ్రీనివాసులు, కుసిదా, ఆశా కార్యకర్త భారతి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వాన్ని ఖండిస్తున్న వైసీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై చంద్రబాబు ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ వై. శివ రామిరెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. శాసనమండలి సమావేశాల్లో మంత్రి నారా లోకేష్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మొత్తం రూ. 6,300 కోట్ల బకాయిలు ఉండగా, కేవలం రూ. 1,200 కోట్లు మాత్రమే విడుదల చేస్తామని చెప్పడం. సరికాదని విద్యార్థుల జీవితాలతో ఆడుకోవందని హెచ్చరించారు. అంతేకాకుండా ఆ నిధులను కూడా ప్రభుత్వం ఇవ్వకుండా, బ్యాంకుల ద్వారా 8 శాతం వడ్డీతో రుణాలు తీసుకోవాలని, ఆ వడ్డీని కళాశాల యాజమాన్యాలే భరించాలని ప్రభుత్వం కోరడం విద్యార్థులను ఇబ్బంది పెట్టడమేనని ఆయన ఆరోపించారు.





## వసుంధర అవతార్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు, ఆర్‌కే స్విమ్మింగ్ పూల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన "వసుంధర అవతార్ ఎగ్జిబిషన్" శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. రాజంపేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ మాజీ బోర్డు సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ ప్రదర్శనను అధికారికంగా ప్రారంభించారు. ఎగ్జిబిషన్ యజమాని మల్లికార్జున ఆహ్వానం మేరకు విచ్చేసిన ప్రసాద్ బాబు, ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఇటువంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, వ్యాపారపరంగా నిర్వాహకులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, వాకా వాసు, బండకింద మనోహర్, ప్రవీణ్, సురేష్, అశోక్, నాగచైతన్య, రాహుల్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిర్వాహక బృందం పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

### - పేకముక్కలు, నగదు స్వాధీనం

**చెన్నూరు – సూర్య వాస్తవం :** మండలంలోని కొండపేట గ్రామం తూర్పు వైపున గల గ్రామ పొలాల్లో ఐదుగురు వ్యక్తులు జూదం ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు శనివారం సిఐ కృష్ణారెడ్డి తన సిబ్బందితోపాటు దాడి చేసి అక్కడ జూదం ఆడుతున్న వారిని పట్టుకుని సంఘటనా స్థలం నుండి రూ. 24,500లు నగదు పేకముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా అసంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిఐ కృష్ణారెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ దుర్గమ్మ ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు





**వేంపల్లె – సూర్య వాస్తవం:** వేంపల్లె లోని సాయి నగర్ కాలనీలో రూ. 2కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయంలో శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు భక్తి శ్రద్దలతో ప్రారంభమ య్యాయని ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. మార్చి 6వతేది నుండి 8వతేది వరకు ప్రతిష్టా మహోత్సవాలు జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు అర్చకులు బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామశర్మ, బ్రహ్మశ్రీ శంకరమంచి సాయిప్రసాద్ నేతృత్వంలో గంగానయనము, గణపతి పూజ, రక్షాబంధనము, ఋత్విక్వరణం, యాగశాల ప్రవేశము, ప్రధాన కలశ స్థాపన,అగ్ని ప్రతిష్ట, దీక్షా హోమం అంకురార్పణ మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అర్చకులు బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామశర్మ మాట్లాడుతూ మొదటి రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగారక్షా బంధనము, దీక్షా హోమం, తదితర పూజా కార్యక్రమాలు ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులతో నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా శనివారం శ్రీ దుర్గమ్మ వారి మూల విరాట్, ఉత్సవ మూర్తి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే చివరి రోజు ఆదివారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి అమ్మవార్ల శాంతి కళ్యాణము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మద్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. కావున భక్తులు ఈ ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొని శ్రీ దుర్గమ్మ కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.




# అనుకున్న దానికంటే ముందుగానే

## 'ఉస్తాద్ భగత్ సింగ్'

థియేటర్లో పవర్ స్టార్ తుఫాన్ కాస్త ముందుగానే రాబోతోంది. సినీ ప్రియులంతా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అనుకున్న దానికంటే ముందుగానే ప్రేక్షకులను అలరించడానికి వచ్చేస్తోంది. ఈ చిత్రాన్ని మార్చి 19వ తేదీన విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వరుసగా వచ్చే లాంగ్ వీకెండ్లు, దాదాపు రెండు వారాల పాటు ఉండే సెలవుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీశ్ శంకర్ కలయికలో వస్తున్న మరో భారీ ఎంటర్‌టైనర్ ఇది.

గతంలో 'గబ్బర్ సింగ్'తో వీరు బాక్సాఫీస్ వద్ద చరిత్ర సృష్టించారు. ఆ మ్యాజిక్‌ను తిరిగి సృష్టించడానికి, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరిచిపోలేని థియేటర్ అనుభవాన్ని అందించడానికి ఈ ద్వయం సిద్ధమవుతోంది.'ఉస్తాద్ భగత్ సింగ్' నేపథ్య సంగీతం బాధ్యతలను ఎస్. తమన్ కు అప్పగించారు. దేవి శ్రీ ప్రసాద్ అందించిన పాటలు ప్రేక్షకులను డ్యాన్స్ చేయిస్తే, తమన్ తన నేపథ్య సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళనున్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పనులు సజావుగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. పరస్పర చర్చల అనంతరం సినిమా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ మార్పు చేయడం జరిగింది.

'గబ్బర్ సింగ్' తరువాత పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు భారీస్థాయిలో ఉన్నాయి. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభించింది.

ప్రచార చిత్రాలు సంచలనంగా మారి, అన్ని సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతూ భారీ బజ్ సృష్టించాయి. 'దేఖ్ లేంగే సాలా', 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి.బ్లాక్‌బస్టర్ కలయికలో వస్తున్న ఈ సినిమా అనుభవాన్ని సంగీత ద్వయం దేవి శ్రీ ప్రసాద్, ఎస్. తమన్ మరోస్థాయికి తీసుకొని వెళ్తున్నారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' కేవలం సినిమా మాత్రమే కాదు, ఇది అభిమానులకు ఒక గొప్ప వేడుకగా, జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా నిలవబోతోంది.'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, ఉత్సాహం రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, మాస్ సినిమాకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి కాస్త ముందుగానే మార్చి 19న థియేటర్లలో 'ఉస్తాద్ భగత్ సింగ్' అడుగుపెట్టనుంది.

# మేం వస్తువులం కాదు



## - కన్నడ నటీమణుల గళం

కన్నడ చిత్ర పరిశ్రమలో హీరోయిన్ల ఆత్మగౌరవం, భద్రతపై ప్రస్తుతం అక్కడ ఒక పెద్ద ఉద్యమం మొదలైంది. సినీ వేడుకల్లో కొంతమంది ఫొటో గ్రాఫర్లు, కెమెరామెన్లు హీరోయిన్ల శరీర భాగాలను జూమ్ చేస్తూ, వారిని అసౌకర్యానికి గురిచేయడంపై హీరో యిన్లు ఒక్కటిగా నిలిచి నిరసన మొదలుపెట్టారు. 'కాంతార' ఫేమ్ సప్తమి గౌడ ఇటీవల సోషల్ మీడియా వేదికగా తన ఆవేదనను పంచుకున్నారు. సినిమా ఈవెంట్లలో హీరోయిన్లు పాల్గొన్నప్పుడు, కెమెరాలను వారి శరీరాలపై అసభ్య కరంగా జూమ్ చేసి ఫొటోలు తీయడం, వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేయడంపై ఆమె మండిపడ్డారు. 'మమ్మల్ని కేవలం వస్తువుల్లా చూడకండి. కళా కారులుగా గౌరవించండి' అంటూ ఆమె ఇచ్చిన పిలుపునకు భారీ మద్దతు లభిస్తోంది. చాష్‌శీతీరచీశ్‌ఉఎియవష్‌ర అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఆమె మొదలుపెట్టిన ఈ ఉద్యమానికి ఆషికా రంగనాథ్, రుక్మిణి వసంత్ కూడా మద్దతు ప్రకటించి, తాము ఎదుర్కొన్న ఇబ్బందులను బయటపెట్టారు. తాజాగా, ఈ వివాదంపై కన్నడ నటుడు శివరాజ్ కుమార్ స్పందించారు. సప్తమి గౌడకు అండగా నిలుస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'మహిళలను గౌరవించడం మనందరి ప్రాథమిక బాధ్యత. సినిమా రంగంలో ఉన్న మహిళలను కేవలం వస్తువుల్లా చూపించే ప్రయ త్నాలను వెంటనే ఆపాలి. ఇలాంటి ప్రవర్తన ఏమాత్రం సమర్థనీయం కాదు' అని ఆయన పేర్కొన్నారు. శివరాజ్ కుమార్ కుమార్తె, నిర్మాత నివేదిత రాజ్ కుమార్ కూడా ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు.

'మహిళలను కేవలం శరీరంగా మాత్రమే చూడటం సమాజంలో పెరిగిపోతున్న దిగజారుడు ధోరణికి నిదర్శనమ'ని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఒక నటిగా కాకుండా, ఒక వస్తువుగా చిత్రీకరించడం వెనుక ఉన్న వికృత మనస్తత్వాన్ని సమాజం సహించకూడదు' అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.



# బౌలర్ల హవా

- తొలిరోజే 13వికెట్లు పతనం
- రోడ్రిగ్స్ అర్ధసెంచరీ
- భారత్ 198ఆలౌట్
- ఆస్ట్రేలియా మహిళలలో ఏకైక గులాబీ టెస్ట్





వాకా: భారత్, ఆస్ట్రేలియా మహిళల మధ్య జరుగుతున్న ఏకైక గులాబీ టెస్ట్‌లో తొలిరోజే 13 వికెట్లు పతనమయ్యాయి. వాకా గ్రౌండ్‌లో శుక్రవారం నుంచి ప్రారంభమైన టెస్ట్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఎలైసా హీలీ బౌలింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన భారతజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 198పరుగులకే ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్(52) అర్ధసెంచరీకి తోడు షెఫాలీ వర్మ(35), కశ్వీ గౌతమ్(34) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా తొలిరోజు ఆట ముగిసే సరికి 3వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది. కెరీర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న ఆస్ట్రేలియా కెప్టెన్ హీలీ బ్యాటింగ్‌లో నిరాశపరిచింది. కేవలం 13పరుగులకే పెవీలియన్‌కు చేరింది. సయాలీ బౌలింగ్‌లో రోడ్రిగ్స్ క్యాచ్ అందుకోవడంతో హీలీ ఇన్నింగ్స్ ముగిసింది. ఓపెనర్లు జార్జియా వోల్(2), లిచ్‌ఫీల్డ్(9) కూడా నిరాశపరిచారు. దీంతో ఆస్ట్రేలియా జట్టు 58పరుగులే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఎలైసా పెర్రీ(43), సథర్లాండ్(20) మరో వికెట్ పడకుండా ఆదుకున్నారు. ఆ జట్టు ఇంకా 102పరుగులు వెనుకబడి ఉంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళలజట్టుకు శుభారంభం దక్కలేదు.

స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన కేవలం 4 పరుగులకే పెవీలియన్‌కు చేరింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ రాణించినా.. ప్రతిక రావల(18) కూడా నిరాశపరిచింది. వరుసగా వికెట్లు కోల్పోయిన భారతజట్టు స్కోర్ 107పరుగులకే చేరేసరికి 5వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో స్టార్ బ్యాటర్ రోడ్రిగ్స్(52) అర్ధసెంచరీకి తోడు కశ్వీ గౌతమ్(34) ఆదుకున్నారు. గత ఐదు టెస్టుల్లో అద్భుత విజయాలను సాధించిన భారత మహిళలజట్టు.. ఆస్ట్రేలియా గడ్డపైనా రాణించిన విషయం తెలిసిందే.

వన్డే సిరీస్‌ను చేజార్చుకున్నా.. టి20 సిరీస్‌ను కైవసం చేసుకొని ఆసీస్‌పై సిరీస్ కొట్టిన తొలి జట్టుగా రికార్డుపుటల్లోకెక్కింది. 2023 నుంచి 2024 జులై వరకు భారత మహిళలజట్టు టెస్టుల్లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలపై విజయాలను నమోదుచేసుకొన్న ఉత్సాహంతో బరిలో దిగింది. ఆస్ట్రేలియా బౌలర్లు సథర్లాండ్స్‌కు నాలుగు, హామిల్టన్‌కు మూడు, గ్రేస్ బ్రౌన్‌కు రెండు, గార్డినర్‌కు ఒక వికెట్ దక్కాయి.

### స్కోర్‌బోర్డు...

ఇండియా మహిళల తొలి ఇన్నింగ్స్: మంధాన (బి)హామిల్టన్ 4, షెఫాలీ వర్మ (సి)బెత్ మూనీ (బి)సథర్లాండ్ 35, ప్రతిక రావల్ (సి)హామిల్టన్ (బి)సథర్లాండ్ 18, రోడ్రిగ్స్ (సి)గార్డినర్ (బి)హామిల్టన్ 52, హర్మన్‌ప్రీత్ కౌర్ (బి)గ్రేసీ బ్రౌన్ 19, దీప్తి శర్మ (సి)బెత్ మూనీ (బి)సథర్లాండ్ 7, రీచా ఘోష్ (సి)అలానా కింగ్ (బి)గార్డినర్ 11, స్నేహ్ రాణా (సి)మెక్ గ్రాత్ (బి)హామిల్టన్ 5, కశ్వీ గౌతమ్ (నాటౌట్) 34, సయాలీ (సి)బెత్ మూనీ (బి)సథర్లాండ్ 7, క్రాంతి గాడ్ (సి)సథర్లాండ్ (బి)బ్రౌన్ 1, అదనం 5. (62.4 ఓవర్లలో ఆలౌట్) 198 పరుగులు. వికెట్ల పతనం: 1/18, 2/54, 3/61, 4/84, 5/107, 6/150, 7/150, 8/157, 9/195, 10/198. బౌలింగ్: బ్రౌన్ 12.4-0-41-2, హామిల్టన్ 11-3-31-3, సథర్లాండ్ 17-5-46-4, మెక్‌గ్రాత్ 4-2-15-0, గార్డినర్ 15-3-39-1, కింగ్ 3-0-23-0

**ఆస్ట్రేలియా మహిళల తొలి ఇన్నింగ్స్:** జార్జియా వోల్ (బి)సయాలీ సత్‌గైర్ 2, లిచ్‌ఫీల్డ్ (సి)రోడ్రిగ్స్ (బి)క్రాంతి గాడ్ 9, ఎలైసా పెర్రీ (బ్యాటింగ్) 43, అలైసా హీలీ (సి)రోడ్రిగ్స్ (బి)సయాలీ సత్‌గైర్ 13, సథర్లాండ్ (బ్యాటింగ్) 20, అదనం 9. (27ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 96పరుగులు. వికెట్ల పతనం: 1/2, 2/31, 3/58 బౌలింగ్: సయాలీ సత్‌గైర్ 8-1-24-2, క్రాంతి గాడ్ 11-2-28-1, కశ్వీ గౌతమ్ 7-1-29-0, స్నేహ్ రాణా 1-0-9-0.

## బ్యాంకులు ప్రాధాన్యతా రంగాలకు
# ఇచ్చే రుణాలపై దృష్టి సారించాలి

- జిల్లాలో వ్యవసాయం,ఉద్యానవన పంటలు,
పశుసంవర్ధక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలి
- మహిళల ఆధ్వర్యంలో నడపబడే సంస్థలకిచ్చే
రుణాల మంజూరును వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే రుణాలపై దృష్టి సారించాలని, మహిళల ఆధ్వర్యంలో నడపబడే సంస్థలకు ఇచ్చే రుణాల మంజూరును వేగవంతం చేయా లని, వ్యవసాయం ఉద్యానవన పంటలు, పశుసంవర్ధక రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ బ్యాంకులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎల్డిఎం ఆంజనేయులు ప్రారంభిస్తూ జిల్లాలోని బ్యాంకుల రుణాల మంజూరు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలు, ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాలు, ఆర్థిక సమ్మిళితత్వం , కరువు మండలాలకు చేయూత, కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం స్వానిధి, పీఎం ఈజిపి, పిఎం విశ్వకర్మ, పియం సూర్య ఘర్, తదితర అంశాలను జిల్లా కలెక్టర్కు కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... అన్నమయ్య జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అయినందున బ్యాంకులు వ్యవసాయం మరియు ఉద్యానవన పంటలకు ఇచ్చే రుణాలను ఎక్కువగా మంజూరు చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు మరియు వ్యవసాయానికి ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలు చేరుకోవడం లేదని తప్పనిసరిగా ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు అన్నమయ్య జిల్లా పర్యటనలో ప్రజల నుండి తీసుకున్న విజ్ఞప్తులలో ముఖ్యమైనది



బ్యాంకుల రుణాలు తక్కువగా ఉండడం అని పేర్కొన్నారు. ఇల్లు కట్టుకోవడానికి చాలామంది పేదలు బ్యాంకుల నుండి కాకుండా ప్రైవేటు వ్యక్తుల నుండి రుణాలు తీసుకోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్యాంకులు దీనిపై దృష్టి సారిం చాలన్నారు. బ్యాంకు సేవలు లేని గ్రామీణ ప్రాంతాలలో అన్ని ప్రధాన బ్యాంకుల బ్రాంచ్ లు ఉండేలా చర్యలు చేపట్టాలని, వచ్చే వారంలోగా సంబంధిత నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యతలో సైబర్ నేరాలను చేర్చాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం సహాయక సంఘాలకు సంబంధించి 77% లక్ష్యాలు చేరుకున్నామని ఎల్డి ఎం కలెక్టర్కు వివరించగా 100% చేరుకోవాలని ఆదేశించారు. బ్యాంకులు తమ వద్దనున్న ప్రధానమంత్రి ఎం ప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం దరఖాస్తులను, ముద్ర యోజన, విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి యోజన దరఖాస్తులను వెంటనే ప్రాసెస్ చేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం కింద 8245 లబ్ధిదారులకు గాను ఏప్రిల్ 01 2025 నుండి డిసెంబర్ 31 2025 వరకు 436 కోట్ల రుణాలు మంజూరు చేశామని ఎల్డిఎం కలెక్టర్కు వివరించగా పూర్తి లక్ష్యాలు చేరుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు.

చేనేత పరిశ్రమకు ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలను పూర్తిగా అందజేయాలని ఎల్డిఎంను ఆదేశించారు. మహిళల ఆధ్వర్యంలో నడపబడే పరిశ్రమలకు అందించే రుణాలను వెంటనే అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకం కింద అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం వల్ల జిల్లాలో రైతాంగానికి అందించే రుణాలపై దృష్టి సారించి లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమా వేశంలో ఎల్డిఎం ఆంజ నేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# యోగి వేమన ఉత్సవాలకు రూ.50వేల 116 విరాళం

**నల్లచెరువు – సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా నల్లచెరువు మండల కేంద్రంలో నిర్వహించుచున్న యోగివేమనస్వామి తిరుణాలలో భాగంగా ఎలక్ట్రిషన్ పరికరాలు గాను 50వేల 116 రూపాయలు ఆర్థిక సహాయం పాల్యం సుధాకర్ అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నల్లచెరువు మండల వాసి అయిన బిల్డర్ పాల్యం సుధాకర్ బెంగళూరులో స్థిరపడి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అంచలంచెలుగా ఎదిగి తనకు తోచిన సహాయం అందిస్తూ కదిరి ప్రాంత వాసులకు అనేక సేవా కార్యక్రమాల్లో చేస్తున్న మనసున్న వ్యక్తి పాల్యం సుధాకర్ . ఆలయ కమిటీ సభ్యులు దృశ్యాలువతో సత్కరించి పూలమాలవేసి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ పంపిణీపై న్యాయం చేయాలి

## - బీజేపీ నాయకులకు కలవకూరు గ్రామస్తుల వినతి



**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామానికి చెందిన ప్రజలు భూ పంపిణీ విషయంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులను కలిసి వినతి పత్రం అందజేశారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రాయలసీమ జోనల్ స్థాయి లిజనతా వారధి కార్యక్రమంలోలి కలవకూరు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నంబర్--1లో 2004 సంవత్సరంలో భూ పంపిణీకి సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు భూమిని సర్వే చేసి తమకు కేటాయించలేదని తెలిపారు. దీంతో చాలా సంవత్సరాలుగా భూమి విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా. నరేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి, శ్రీమతి అనూష, జనతా వారధి జిల్లా కో-కన్వీనర్ తంజా మోహన్ ప్రేమ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అధికారి బాధ్యతగా పనిచేస్తే
# పిల్లలు భవిష్యత్తు బాగుంటుంది

## - రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** ప్రతి అధికారి బాధ్యతగా పనిచేస్తే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల అంబేద్కర్ అంగనవాడి ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ లకడబల జడ్పీ ఉన్నత బాలుర పాఠశాల ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అన్ని పాఠశాలలో బాగానే ఉంది ముఖ్యంగా ఏపీ మోడల్ హాస్టల్ లో భోజనాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న ఉచిత ఆహారాన్ని పిల్లలకు సక్రమంగా అందిస్తే పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న ఉచిత ఆహారాన్ని పిల్లలకు మెనూ ప్రకారం అందించాలన్నారు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ఆహారాన్ని



సక్రమంగా అందించాలని ఆయన అన్నారు పిఎం మాతృ వందన అనే పథకం కింద మొదటి కాన్పుకు ప్రభుత్వం 5000 రెండో కాల్పుకు బాలిక అయితే 6000 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు పాఠశాలలోని మధ్యాహ్నం భోజన పథకం మెనూ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు రాష్ట్రంలో అన్ని పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు రేషన్ షాపులు పరిశీలించామని ఎక్కడైనా లోపాలు ఉంటే వారిని సస్పెండ్ చేయాలని అధికారులకు నివేదన పంపిస్తామని ఈ లోపాలు రాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేస్తే మంచిది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల డిఎం వై సుమతి జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి తేజస్విని ఐసిడిఎస్ పిడి హైమావతి లీగల్ మెట్రాలజీ అధికారి దివ్య తాసిల్దార్ క్రాంతికుమార్ ఆర్ఐ రాజేష్ ఐసిడిఎస్ సిడిపిఓ జహ్రాబి సూపర్వైజర్లు దాదు బి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వారాల రమేష్ కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .




# మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ

## - శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కెవిఐసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌గ్రిప్

**చెన్నూరు – సూర్య వాస్తవం :** మండలంలోని రామనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన (జీవీవై ) పథకం కింద టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (కేవీఐసి) స్టేట్ డైరెక్టర్ డా.ఎస్.గ్రీప్ విజయవాడ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఎల్. ఎన్.మూర్తి పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ, కేవీఐసి గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద సాంప్రదాయ గ్రామీణ చేతివృత్తుల వారిని గుర్తించి వారికి వివిధ చేతి వృత్తులలో శిక్షణ అందించి వారికి ఆదాయం పెంచేలా ప్రోత్సహించడం జరుగుతుందని వార తెలిపారు. ఈ పథకం ద్వారా శిక్షణ పొందిన వారు ఆధునిక పద్ధతులు,



మెరుగైన పరికరాలు (కుట్టు మెషిన్ లు) ఉపయోగించి తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం పొందగలరని చెప్పారు.శిక్షణ పూర్తి చేసిన వారికి మెరుగైన కుట్టు మెషిన్ అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.జనార్ధన,డీఆర్డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర ప్రసాద్,జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి పి.శైలజ హాజరయ్యారు.అలాగే కే.సీ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ తడిగొట్ల వెంకట సుబ్బా రెడ్డి (బుజ్జన్న), రామనపల్లి సర్పంచ్ దీపం స్వప్నిక,లేవాకు సుబ్బా రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు చేతివృత్తులు,స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం.ఇంటి నుంచే ఉపాధి పొందే విధానాలపై సూచనలు సలహాలు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. సంగమిత్ర సేవా ఖాదీ అండ్ రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ (పల్లికోన, బాపట్ల జిల్లా) సెక్రటరీ కామేశ్వరరావు, మొరగుడి ఖాదీ వీవర్స్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ బి.గురుస్వామి పాల్గొని టైలరింగ్ శిక్షణ కార్యక్రమం పై మాట్లాడటం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది మహిళలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన “ ఉద్యమి“ సభ్యత్వ నమోదు

**ఉరవకొండ – సూర్య వాస్తవం:** జనసేన పార్టీ నిర్వహిస్తున్న “ఉద్యమి” సభ్యత్వ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని ఉరవకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నేతలు బోయ దేవేంద్ర, చంద్రశేఖర్ రమేష్ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన మహా యజ్ఞంలో భాగంగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతోందని బోయ దేవేంద్ర .?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన “ఉద్యమి” సభ్యత్వం తీసుకున్న వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రమాద బీమా సదుపాయం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు మరణం సంభవించిన పక్షంలో రూ. 5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని, అదేవిధంగా ఉరవకొండ నియోజకవర్గంలోని జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు తప్పనిసరిగా ఈ ఉద్యమి సభ్యత్వాన్ని తీసుకోవాలని, అలాగే ఈ కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# మహిళలపై నేరాలను మొదటి దశలోనే అరికట్టాలి

- మహిళల భద్రతలో సమాజం పాత్ర కీలకం
- సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** మహిళలపై నేరాలు చిన్న దశల నుంచి ప్రారంభమై పెద్ద నేరాలకు దారితీసే అవకాశం ఉన్నందున, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి మొదటి దశలోనే అరికట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మదనపల్లి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మహిళల రక్షణ కొరకు ప్రభుత్వం చేప డుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ఎక్కడైనా నేరాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు, శక్తి టీంకు లేదా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించాలని కోరారు. చిన్న స్థాయిలో కనిపించే నేరాలను అదే దశలో ఆపకపోతే అవి తరువాత పెద్ద నేరాలుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతరులకు కూడా ఇలాంటి విషయాలను వెంటనే తెలియజేయాలని అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరిగిందని పేర్కొన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలను ఎక్కువ మంది ఉపయోగిస్తున్నారని తెలిపారు. నిరంతరం ఫోన్ సందేశాలు, సోషల్ మీడియా అప్డేట్లు చూస్తూ ఉండటం వల్ల వ్యక్తులు తమ పనులపై పూర్తిగా దృష్టి పెట్టలేని పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. సాంకేతికత మనకు సహాయ పడుతున్నప్పటికీ మన మేధస్సును పూర్తిగా భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. మనం స్వయంగా ఆలోచించడం, మెదడును ఉపయోగించడం తగ్గిస్తే దీని ప్రభావం భవిష్యత్తులో మానవ సమాజంపై పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్రంలో ఉన్న పరిణామ సిద్ధాంతం ప్రకారం మనం ఉపయోగించని అవయవాలు క్రమంగా పనికిరాని స్థితికి చేరుతాయని చెప్పారు. అదే విధంగా మన మెదడును తక్కువగా ఉపయోగిస్తే దాని ప్రభావం భవిష్యత్తులో మన జీవిత విధానంపై పడే అవకాశం ఉందని హెచ్చరించారు. కాబట్టి సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవడంతో పాటు మన ఆలోచనా శక్తిని, దృష్టి కేంద్రీకరణను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. అలాగే సమాజంలో భద్రతను పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని కోరారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా అనేక తప్పుడు ఖాతాలు, తప్పుడు సమాచారాలు సులభంగా సృష్టించబడుతున్నాయని తెలిపారు. ఫోటోలు, సందేశాలు మరియు సంభాషణలను సులభంగా రూపొందించవచ్చని, కృత్రిమ మేధస్సు సహాయంతో కూడా సందేశాలను తయారు చేయవచ్చని పేర్కొన్నారు. కాబట్టి సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొన్ని సోషల్ మీడియా వేదికల్లో అసభ్యకరమైన కంటెంట్ అధికంగా వ్యాప్తి చెందుతున్నందున విద్యార్థులు అలాంటి విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తమ భవిష్యత్ లక్ష్యాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోరగా పుంగనూరుకు చెందిన ఒక విద్యార్థిని ప్రస్తుతం బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం చదువుతున్నానని, భవిష్యత్తులో ఐఏఎస్ అధికారి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపింది. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు లేచి కరెంట్ అఫైర్స్, సివిక్స్ వంటి విషయాలను క్రమంగా చదువుకుంటున్నానని ఆమె చెప్పగా సభలో ఉన్నవారు చప్పట్లతో అభినందించారు.



జీవితంలో ఒక స్థాయికి చేరుకోవడం అనేది కార్డులతో రాజభవనం నిర్మించడంలాంటిదని, ఒక్కో మెట్టు జాగ్రత్తగా నిర్మించాలి, చిన్న తప్పిదం జరిగినా మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం యువతలో వేగంగా వాహనాలు నడపడం, చెడు అలవాట్లు అలవాటు చేసుకోవడం వంటి కారణాలతో కొంతమంది చిన్న వయసులోనే కేసుల్లో ఇరుక్కుంటున్నారని, ఒకసారి ఎఫ్ఐఆర్ నమోదైతే భవిష్యత్తులో పాస్‌పోర్ట్ పొందడం, పోలీస్ వెరిఫికేషన్ పొందడం కష్టమవుతుందని, ప్రభుత్వ ఉద్యోగాలు దాదాపు అసాధ్యమవుతాయని వివరించారు. ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీలు కూడా ఉద్యోగాల నియామకంలో క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్‌ను పరిశీలిస్తున్నాయని తెలిపారు. అలాగే స్నేహితుల ఒత్తిడి కారణంగా కొంతమంది యువత తప్పు నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని కష్టపడి చదువుకోవాలని సూచించారు. జీవితంలో పదహారు సంవత్సరాల నుంచి ఇరవై రెండు సంవత్సరాల మధ్య ఉండే ఆరు సంవత్సరాలు అత్యంత కీలకమని, ఈ కాలంలో కష్టపడి సరైన దారిలో నడిస్తే తర్వాతి అరవై సంవత్సరాలు సుఖంగా గడపవచ్చని, అదే సమయంలో ఈ కాలంలో కష్టపడకుండా సౌకర్యాలను మాత్రమే ఎంచుకుంటే తర్వాతి జీవిత మంతా కష్టపడాల్సి వస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి లక్ష్యాలను సాధించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ...నేటి యువత, ముఖ్యంగా జెన్–జీ (+వఅ–) తరానికి చెందిన వారు సోషల్ మీడియా వినియోగం మరియు వ్యక్తిగత సంబంధాల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వివాహం వంటి నిర్ణయాలు తీసుకునే ముందు ఉద్యోగం ఉందా లేదా, భవిష్యత్తులో తాను స్వతంత్రంగా నిలబడగలనా లేదా, తల్లిదండ్రుల అభిప్రాయం ఏమిటి వంటి అనేక అంశాలను పరిశీలించడం అవసరమని పేర్కొన్నారు. ఈ అంశాలను సమగ్రంగా ఆలోచించిన తర్వాత నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఎవరితో చాట్ చేయాలి, ఎంత వరకు సమాచారం పంచుకోవాలి అనే అంశంపై నియంత్రణ కలిగి ఉండాలి. వ్యక్తిగత లేదా అభ్యంతరకర ఫోటోలను ఇతరులకు పంపడం లేదా షేర్ చేయడం ప్రమాదకరం. నేడు మీరు తీసుకునే ప్రతి చిన్న నిర్ణయం మీ రాబోయే 60 ఏళ్ల జీవితాన్ని ప్రభావితం చేస్తుందని గుర్తించాలి. ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి వేదికలపై తెలియని వ్యక్తులతో పరిచయాల విషయంలో 'నో' అని చెప్పడం అలవాటు చేసుకోవాలి. ఈ ప్రపంచం మనం అనుకున్నంత స్వచ్ఛంగా ఉండదని, ఎదుటివారు మనల్ని వాడుకునే అవకాశం ఉంటుందని యువత గుర్తించి మెదలాలని తెలియజేశారు.

అదేవిధంగా మహిళలు, పిల్లలు, యువతిపై ఎటువంటి వేధింపులు, అన్యాయాలు లేదా నేరాలు జరిగినా అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. పోక్సో కేసులు, ఈవ్ టీజింగ్, సైబర్ స్టాకింగ్, అత్యాచారాలు వంటి మహిళలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు మరియు పిల్లలకు భద్రమైన సమాజాన్ని అందించేందుకు అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రజల సహకారం కూడా అవసరమని కోరారు. చివరగా విద్యార్థులందరూ తమ భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ విధి నిర్వహణలో విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతి యువకుల ప్రేమ పెళ్లిల జీవితం గురించి తమకు ఎదురైన అనుభవాలను విద్యార్థులకు తెలియజేస్తూ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలతో విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో తయారుచేసిన గుడ్ టచ్,బ్యాడ్ టచ్ షార్ట్ ఫిలింను, వివిధ ప్రదేశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ఫోటోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎం. వెంకటాద్రి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శంకర మల్లయ్య, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, శక్తి టీం ఎస్సై గాయత్రి , పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ముచ్చుకోట సుష్మ మరో ఘనత




**అనంతపురం– సూర్య వాస్తవం :** అనంతపురంలోని రుద్రంపేటకు చెందిన డాక్టర్ ముచ్చుకోట సుష్మ మరో ఘనత సాధించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యుగంలో ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌పై అంతర్జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. వియాత్నం దేశంలోని కెన్తో నగరంలో గల నామ్కివ్ థో యూనివర్సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆమె 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఇన్ ది ఎరా ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డిజిటల్ ట్రాన్సుర్మేషన్– ఇన్నోవేషన్, అప్లికేషన్ అండ్ అడ్వాన్స్మెంట్' అనే అంశంపై తన పరిశోధన ప్రదర్శనను సమర్పించారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఔషధశాస్త్ర నిపుణులు పాల్గొన్నారు. డాక్టర్ సుష్మ తన ప్రదర్శనలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), జీనోమిక్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్లో ఔషధ పరిశోధన, వ్యాధి నిర్ధరణ, చికిత్సా విధానంలో ఎలా కీలక పాత్ర పోషిస్తాయో వివరించారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి క్లిష్ట వ్యాధుల చికిత్సలో ఏఐ ఆధారిత ప్రెసిషన్ మెడిసన్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆమె వెల్లడించారు. ఇప్పటికే పలు జాతీయ స్థాయి అవార్డులు అందుకున్న డాక్టర్ సుష్మ.. తాజాగా మరో ఘనత సొంతం చేసుకొని మన జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై చాటారు. డాక్టర్ సుష్మను ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అనేక మంది ప్రముఖులు అభినందించారు.

**డాక్టర్ సుష్మ నేపథ్యం..**

శింగనమల మండలం నార్పలకు చెందిన డాక్టర్ ముచ్చుకోట సుష్మ.. కడపలోని రిమ్స్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్‌గా, హెచ్‌ఓడీగా పని చేస్తున్న డాక్టర్ ముచ్చుకోట బాబు తనయ. ప్రస్తుతం వారి కుటుంబ అనంతపురంలోని రుద్రంపేటలో నివసిస్తోంది.

## బీజేపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా..

**- చెన్నైలో అసెంబ్లీ ప్రబారి యోజన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి**





**రాయదుర్గం – సూర్య వాస్తవం:** రానున్న తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఎన్నికలు పురస్కరించుకొని , భారతీయ జనతా పార్టీ చెన్నై పట్టణ కార్యాలయంలో అసెంబ్లీ ప్రభరి యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపరామచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో కాపు రామచంద్రారెడ్డి పేర్కొంటూ... కేంద్ర రాష్ట్ర బిజెపి చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీ అభివృద్ధికి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని, కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ ఆదేశాల మేరకు వివిధ రాష్ట్రాలకు వెళ్లి పార్టీ బలోపేతానికి పనిచేస్తామని, చెన్నై పట్టణంలో అసెంబ్లీ ప్రభరి యోజన కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణం అన్నారు.

బిజెపి సంఘటన ప్రధాన కార్యదర్శి సంతోష్ జి.తమిళనాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు నాయినర్ నరేంద్రన్ బిజెపి పెద్దలు తత్తర్లు పాల్గొన్నారు.

## పప్పుశనగ కొనుగోలులో రైతుకు గిట్టుపాటు ధర కల్పించాలి

**- ఉరవకొండ ఏడిఏ ఆఫీస్ ముందు రైతులు మహాధర్నా**



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో పప్పుశనగ కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు, రైతు సంఘ నాయకులు, వామపక్ష నాయకులు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న ఏడీఏ ఆఫీస్ ముందు మహా ధర్నా చేపట్టారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీహెచ్ రాయుడు పర్యవేక్షణలో జరిగిన ఈ నిరసనలో, రైతుకి క్వింటాల్‌కు రూ.8,000 గిట్టు ధరతో పాటు కేరళ మాదిరి బోనస్ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఏడీఏకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు సంఘాలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

## హనుమంతరాయ చౌదరిని పరామర్శించిన వై.మధుసూదన్ రెడ్డి, సోమర జయచంద్ర నాయుడు



**అనంతపురం –సూర్య వాస్తవం :** కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే అనారోగ్యంతో అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హనుమంతరాయ చౌదరిని కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి, వైసీపీ నాయకులు మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ సోమర జయచంద్ర నాయుడు పరామర్శించారు. హనుమంతరాయ చౌదరి ఆరోగ్య స్థితిగతులపై వైద్యులతో చర్చించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. హనుమంతరాయ చౌదరి వైద్యుల కృషి, దేవుడి ఆశీస్సులతో ఆయన అనారోగ్యం నుంచి బయటపడి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మనమధ్యకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# టీనేజీ ప్రెగ్నెన్సీలపై ఆందోళన

- జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ
- ఉమ్మడి జిల్లాలో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు, మాతా, శిశు మరణాలపై మండిపాటు
- వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పని అసహనం
- కలెక్టర్ ఆనంద్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**అనంతపురం– సూర్య వాస్తవం ప్రతినిధి:** ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నన్సీలు, మాతా శిశు మరణాలపై ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వాటిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం వేదికైంది. అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో గల డీపీఆర్సీ భవన్ లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన దిశ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ ఆనంద్, జెడ్పీ సీఈఓ శంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య వేదికపై ఆశీనుల య్యారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా చర్చను ప్రారంభించారు. ముందుగా అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. వైద్య ఆరోగ్య శాఖ గురించి చర్చ ప్రారంభించగానే.. జెడ్పీ చైర్ పర్సన్ బోగి గిరిజమ్మ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నన్సీలో ఉమ్మడి అనంతపురం జిల్లా మొదటి స్థానంలో ఉండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మాతా, శిశు మరణాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఆరికట్టేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని డీఎంహెచ్ ఓ డాక్టర్ భ్రమ రాంబదేవిని ప్రశ్నించారు. ఆమె ఇచ్చిన సమాధానంతో గిరిజమ్మ సంతృప్తి చెందలేదు. పిల్లలకు పాఠశాల స్థాయి నుంచే గుడ్ టచ్–బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలని గిరిజమ్మ సూచించారు. కలెక్టర్ జోక్యం చేసుకొని కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నన్సీ, మాతా, శిశు మరణాలపై ఐసీడీఎస్ అధికారులతో కలసి విస్తృతమైన ప్రచారం చేస్తున్నట్లు డీఎంహెచ్ఓ చెప్పుకొచ్చారు. 108 అంబులెన్స్ లు కనిపించడం లేదని, ఆక్కడక్కడ ఉన్నా కాల్ చేసినా స్పందించడం లేదని, సకాలంలో రావడం లేదని ఆరోపించారు. దీంతో ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని గిరిజమ్మ సభ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలో జరిగిన కొన్ని సంఘటనలను తెలిపారు. 108 విభాగం అధికారులను ఎంపీ, కలెక్టర్ పలు అంశాలు ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. కాల్ వచ్చిన 10, 15 నిమిషాల్లో ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగా వండడం లేదని తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద పదేళ్లుగా మంజూరై, పెండింగ్ లో ఉన్న పనులను ఈ నెల 10లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, దీని వల్ల ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెరిగిందని, పనుల్లో నాణ్యత కూడా దెబ్బతినే ప్రమాదముందని, గడువు పొడిగించాలని గిరిజమ్మ కోరారు. దీనిపై కలెక్టర్ ఆనంద్ స్పందిస్తూ ఈ నెల 21 వరకు గడువు ఉందని, అయితే ఇది కేంద్ర ప్రభుత్వం పెట్టిన పాలసీ అని పేర్కొన్నారు. గడువు పొడిగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఆర్డీటికి సంబంధించి ఎస్.సీ.ఆర్.ఐ రెన్యువల్ అంశం ఎంత వరకు వచ్చిందని ఎంపీ అంబికాను ఆమె ప్రశ్నించారు. సాధ్యమైనంత తొందరగా సానుకూల నిర్ణయం తీసుకునేలా కూటమి ఎంపీలందరూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆమె కోరారు. ఇంకా పలువురు సభ్యులు తమ ప్రాంత సమస్యలను ఏకరువు పెట్టారు.



**సమస్యలపై తక్షణం స్పందించండి: కలెక్టర్ ఆనంద్**

దిశా సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. బెళుగుప్ప మండలంలోని సొసైటీని తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డీసీఓను ఆదేశించారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్, హార్టికల్చర్ అభివృద్ధి తదితర అంశాలపై దృష్టి పెట్టామన్నారు. పీఎండీడీకేవై కింద కార్యాచరణ ప్రణాళిక పంపాలని ఆదేశించారు. ఎన్ఆర్జీఎస్ కింద జిల్లాలో చేపట్టిన పనులన్నీ పూర్తి చేయాలని, నెలాఖరు వరకు ఆయిన పనులకు సంబంధించిన బిల్లులన్నీ అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ విషయంగా సమస్యలు లేదా సందేహాలు ఉంటే డ్వామా పీడీని అడిగి పరిష్కరించుకోవాలని ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖ అధికారులనుద్దేశించి అన్నారు. 108 వాహనాల విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చూసుకోవాలని ఆ విభాగం జిల్లా కో– ఆర్డినేటర్ ను ఆదేశించారు.

**సమష్టిగా పని చేసి జిల్లా సమగ్రాభివృద్ధికి పాటుపడదాం: ఎంపీ అంబికా**

అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారం, సమన్వయంతో పని చేసి జిల్లా సమగ్రాభివృద్ధికి పాటుపడదామని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జిల్లాలో విజయవంతంగా అమలయ్యేలా అందరూ సమష్టిగా పని చేద్దామని కోరారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ పని తీరు గురించి కలెక్టర్ ప్రశంసించారని, ఆయన మరింత పట్టుదలతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని అందుకు తామంతా సహకరిస్తామని హామీ ఇచ్చారు. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్ పని చేసేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం రూరల్ నారాయణపురంలో ఉపాధి హామీ పథకం మస్టర్లు ఓపెన్ కావడం లేదని, నిర్దేశిత సమయంలోగా సమస్య పరిష్కరించాలని ఎంపీ స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా వివిధ అంశాలపై సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు, దిశ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధురాలకు అన్ని తానై...!

- రామాంజినమ్మకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన చిన్నపు ఆనంద్ రెడ్డి



**ప్యాపిలి – సూర్య వాస్తవం :** నేటి రోజుల్లో తమ పిల్లలే తమను వద్దుంటున్నారు.. ఇలా బయటకి వచ్చే వృద్ధ తల్లిదండ్రులెందరో ఉన్నారు. అనాథ వికలాంగులైన మృతురాలు రామాంజినమ్మకు అండగా ఉంటూ ఆమె బాగోగులు చూసుకునేవాడు ఇలా అన్ని తానై ఆమె బాధ్యతలను ఇన్ని రోజులు నెరవేరుస్తూ.. అంతిమ సం స్కారాలు చేశాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారి చిన్నపు ఆనంద్ రెడ్డి మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామానికి చెందిన 63 ఏళ్ల వృద్ధ వికలాంగురాలైన రామాంజినమ్మకు ఎవరూ లేకపోవడంతో,శుక్రవారం నాడు చిన్నపు ఆనంద్ రెడ్డి ఆమె అంత్యక్రియలను నిర్వహించారు. రామాంజినమ్మ అంత్యక్రియలు చేయడం పట్ల గ్రామంలో ఆనంద్ రెడ్డికి సర్వత్ర ప్రశంసలు వెల్లు వెత్తుతున్నాయి ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దామోదర్ నాయుడు, రెడ్డి రవి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న కొత్త పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన కడప జిల్లా ఎస్పీ






**లింగాల క్రైమ్ –సూర్య వాస్తవం :** నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవన పనులను శుక్రవారం కడప జిల్లా షెల్కే నచికేత్ విశ్వనాథ్, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ లింగాలలో నిర్మాణంలో ఉన్న కొత్త పోలీస్ స్టేషన్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అందుకే ప్రస్తుతం పనుల పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఇక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హోంమంత్రి హాజరవుతారా అనే ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడుతూ హోంమంత్రి వస్తారా లేదా అనే విషయం ఇంకా ఖరారు కాలేదన్నారు. అయితే ఇది పోలీస్ శాఖకు సంబంధించిన కార్యక్రమం కావడంతో హోంమంత్రి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎస్పి మురళి నాయక్, పులివెందుల అర్బన్ సిఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, ఎస్ఐలు సీఐలు పాల్గొన్నారు.

## కీలక పురోగతి సూచికల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే అభివృద్ధి సాధ్యం

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** ఆరు కీలక పురోగతి సూచికల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తే అభివృద్ధి సాధ్యమవు తుందని నీతి అయోగ్ అధికారి రాధిక మూలే పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోనంపేట అంగన్వాడి కేంద్రం దేవళంపల్లి జడ్పీ హైస్కూల్లోని మరుగుదొడ్లు పరిశుభ్రత కుర్నూతల ప్రాథమిక పాఠశాలలోని మరుగుదొడ్లు లక్కిరెడ్డిపల్లె పశు సవర్తక శాఖ ఆఫీసు ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం కింద నిర్దేశించిన ఆరు కీలక పురోగతి సూచికలు (కె.పి.ఐ) పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆకాంక్షత బ్లాక్ కార్యక్రమం సంపూర్ణత అభియాన్ 2 లో భాగంగా ప్రతి అధికారి పాత్ర తప్పనిసరి అన్నారు. రైతు సేవా కేంద్రాలను అమలు అవుతున్న సేవా కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉండి అమలుపరచాలన్నారు. ప్రతి అధికారి కృషి ఫలం తోనే దేశం రాష్ట్ర గ్రామ అభివృద్ధి చెందుతుందని అభివృద్ధిలో అందరిదీ కీలకపాత్ర ఉంటుందన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. ప్రతి అధికారి ప్రతి వ్యవస్థపై దృష్టి సారిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ చక్రినాయక్ సంపూర్ణ అభియోగి మండల కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి కాశీ ప్రసాదాన్ని అందజేసిన వైసీపీ నాయకులు



**పులివెందుల – సూర్య వాస్తవం :** కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి కాశి జలాన్ని వైకాపా వైకాపా నాయకులు కిరణ్, నవీన్ లు శుక్రవారం ఎంపీ అవినాష్ రెడ్డికి ఆయన నివాస ప్రాంగణంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాశీ విశ్వేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కాశి జలాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కాశీ విశ్వేశ్వరుని ప్రసాదాన్ని, జలాన్ని అందించడం జరిగిందన్నారు. ప్రజల మనిషి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఏ సమస్య వచ్చినా నేను ఉండా అంటూ ముందుకు వచ్చే ఏకైక నాయకుడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కాశీ విశ్వనాధునికి ప్రత్యేక పూజలు చేయించినట్లు వారు తెలిపారు.

## పులివెందుల సీఐల బదిలీలు

- అర్బన్, రూరల్, ట్రాఫిక్ స్టేషన్లకు కొత్త సిఐలు

**పులివెందుల– సూర్య వాస్తవం :** కర్నూలు రేంజ్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డ్ ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా కారణాల దృష్ట్యా తక్షణమే అమలులోకి వచ్చేలా ఈ బదిలీలు చేపట్టినట్లు డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ వెల్లడించారు.ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్లకు కొత్త సి ఐ అధికారులు నియమితులయ్యారు. పత్రికముకంగా వివరాలు తెలియజేస్తూ నంద్యాల జిల్లా డీపీటీసీలో పనిచేస్తున్న కె.శ్రీరామ్‌ను పులివెందుల అర్బన్ సీఐగా, ఇప్పటివరకు పులివెందుల అర్బన్‌లో పనిచేస్తున్న వి.సీతారామిరెడ్డిని పులివెందుల రూరల్ సిఐ గానియమించారు.వీఆర్‌లో ఉన్న కె.శాంతి లాల్‌ను పులివెందుల ట్రాఫిక్ సీఐగా నియమించగా, ఇక్కడ పనిచేస్తున్న డి.హాజీ వలీని నంద్యాల డీపీటీసీకి బదిలీ చేశారు.

